
Email : telanganaveenaoffcial@gmail.com
Title Code : 12280
# తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com | హైదరాబాద్ | సంపుటి : 1 సంచిక : 188 | బుధవారం, మార్చి 20 2024 | పేజీలు - 8 | వెల : 3 రూ/..

# హిందూశక్తిని నాశనం చేసే కుట్ర

## ఇండియా కూటమి తీరుపై మండిపడ్డ మోడీ - సేలం బిజెపి సభలో కూటమి నేతలపై ఆగ్రహం



**సేలం,మార్చి19తెలంగాణ వీణ :** శక్తికి వ్యతిరేకంగా కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను ప్రతిపక్ష ఇండియా కూటమి మొత్తానికి ఆపాదిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తమిళనాడులోని సేలంలో బిజెపి నిర్వహించిన బహిరంగ సభలో ప్రధాని ప్రసంగిస్తూ కాంగ్రెస్‌తోపాటు దాని మిత్రపక్షమైన తమిళనాడులోని అధికార డిఎంకె హిందువులకు చెందిన శక్తిని నాశనం చేయాలని చూస్తున్నాయని, అయితే చివరకు ఆ పార్టీలే నాశనమవుతాయని మండిపడ్డారు. కాంగ్రెస్, డిఎంకె నాణానికి రెండు ముఖాలుగా ఆయన అభివర్ణించారు. ఆ రెండు పార్టీలదీ అవినీతి, వారసత్వ రాజకీయాల చరితని ఆయన ఆరోపించారు. రాహుల్ గాంధీ ఆదివారం ముంబైలో ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ శక్తిపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి. ఈ వ్యాఖ్యలకు ప్రధాని దీటుగా స్పందిస్తూ తన దృష్టిలో ప్రతి తల్లి, కుమార్తె శక్తి రాపాలని, వారి భద్రత కోసం ప్రాణత్యాగానికైనా తాను సిద్ధని ప్రకటించారు. కాగా ఆదివారం తాను శక్తిపై చేసిన వ్యాఖ్యలపై రాహుల్ సోమవారం వివరణ ఇచ్చారు. తాను మతపరమైన శక్తి గురించి మట్లాడలేదని, అధర్మం, అవినీతి, అస్యతాలకు చెందిన శక్తి గురించి మట్లాడానని ఆయన తెలిపారు. కాగా..సేలం సభలో మోడీ ప్రసంగిస్తూ ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలు ఇతర పతాల గురించి ఎన్నడూ తప్పుగా మాట్లాడరని, కాని హిందూ మతాన్ని దూషించడానికి క్షణం కూడా ఆలస్యం చేయరని ఆరోపించారు. ఎన్నికల ప్రచారం మొదలైందని, ఇండియా కూటమి ముంబైలో నిర్వహించిన తన మొదటి సభలోనే తన దురుద్దేశాలను బయటపెట్టుకుందని మోడీ విమర్శించారు. మనం శక్తి అని పిలుపుచుకున్న విశ్వాసాన్ని నాశనం చేస్తామని ఇండియా కూటమి ప్రకటించిందని, హిందూత్వంలో శక్తి అంటే ఏమిటో తమిళనాడులోని ప్రతి ఒక్కరికి తెలుసునని ఆయన వ్యాఖ్యానించారు. తమిళనాడులో శక్తి అంటే కంచి కామాక్షి అమ్మవారు, మదుర మీనాక్షి అమ్మవార్లతోపాటు శక్తి పీఠం, సమయపురం మారియమ్మన్ వంటి స్త్రీ రూపంలో ఉన్న దేవతామూర్తులని అర్థమని ప్రధాని చెప్పారు. అంతేగాక హిందూ మతంలో శక్తి అంటే మాతృ శక్తి, నారీ శక్తి అని కూడా అర్థమని ఆయన వివరించారు. జాతపీయ కవి సుబ్రమణ్య భారతిని గుర్తు చేస్తూ భారత మాతను శక్తి స్వరూపిణిగా ఆయన పూజించారని, దేశ నారీ శక్తిని కూడా ఆరాధించారని ప్రధాని తెలిపారు.

# ఉపరితల ద్రోణి ప్రభావం

# ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మేఘావృతం

## పలుచోట్ల అకాల వర్షాలకు అవకాశం



**హైదరాబాద్,మార్చి19తెలంగాణ వీణ :** పశ్చిమ విదర్భ, దాని పరిసర ప్రాంతాలలో సగటు సముద్ర మట్టానికి 1.5 కిలో మీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం ఒకటి కేంద్రీకృమై ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ద్రోణిదక్షిణ తమిళనాడు నుంచి అంతర్గత కర్ణాటక మీదుగా పశ్చిమ విదర్భ, దాని పరిసర ప్రాంతాలలో కేంద్రీకృతమైన ఉపరితల ఆవర్తనం వరకు సముద్ర మట్టానికి 0.9 కిలో మీటర్ల ఎత్తులో కొనసాగుతుందని తెలిపారు. దీని ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు అక్కడ అక్కడ ఎల్లుండి కొన్ని చోట్ల కురిసే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో ఉరుములు, మెరుపులు, వడగళ్ళతో పాటు గంటకు 30 నుండి 40 కి. మీ వేగంతో వీచే ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు, ఎల్లుండి ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుండి 40 కి. మీ వేగంతో వీచే ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు అక్కడ అక్కడ కురిసే అవకాశం ఉంది. 19న తెలంగాణలోని నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లోని ఏకాంత ప్రదేశాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వడగళ్లవాన పడే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. హైదరాబాద్ లో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంది. నగరంలో తేలికపాటి చినుకులు కురిసే అవకాశం ఉంది. ఉదయం వేళల్లో పొగమంచు పరిస్థితులు ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు వరుసగా 35 డిగ్రీలు, 23 డిగ్రీలుగా ఉండే అవకాశం ఉంది. ఉపరితల గాలులు గంటకు 6 నుంచి 8 కిలో మీటర్ల వేగంతో ఆగ్నేయ దిశగా ఉండే అవకాశం ఉంది. నిన్న గరిష్ఠ ఉష్ణోగ్రత 33.6 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 24.3 డిగ్రీలుగా నమోదైంది. 71 శాతంగా గాలిలో తేమ శాతం నమోదైంది. జార్ఖండ్ నుంచి ఒడిశా మీదుగా ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ వరకు సగటు సముద్ర మట్టానికి సగటున 0.9 కిలో మీటర్ల ఎత్తులో ద్రోణి వ్యాపించి ఉందని తెలిపారు. ఈ ప్రభావంతో దక్షిణ కోస్తా ఆంధ్రలో వాతావరణం పొడిగానే ఉంటుందని అమరావతి వాతావరణ అధికారులు తెలిపారు. ఉత్తర కోస్తాంధ్రలో తేలికపాటి వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉందని తెలిపారు. రాయలసీమలో ఎక్కువగా వాతావరణం పొడిగా ఉంటుందని చెప్పారు.

## తాగునీటికి ధోకా లేకుండా

# చర్యలు

## అధికారులను ఆదేశించిన సిఎస్ శాంతికుమారి



**హైదరాబాద్,మార్చి19తెలంగాణ వీణ :** రాష్ట్రంలోని రిజర్వాయర్లలో సరిపడా నీరు ఉన్నందున ప్రస్తుత వేసవి కాలంలో తాగు నీటి అవసరాలకు ఏవిధమైన ఇబ్బందులు లేవని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి స్పష్టం చేశారు. రాష్ట్రంలో తాగునీటి సరఫరా పరిస్థితులపై సంబంధిత శాఖల అధికారులతో మంగళవారం ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి దాన కిషోర్, పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా, నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, పంచాయతీ రాజ్ కమీషనర్ అనితా రామచంద్రన్, జీ.హెచ్.ఎం.సి కమీషనర్ రోనాల్డ్ రోస్, మున్సిపల్ శాఖ డైరెక్టర్ దివ్య, మిషన్ భగీరథ ఈ.ఎన్.సి. కృపాకర్ రెడ్డి తదితర అధికారులు ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, యుద్ధప్రాతిపదికన మరమత్తులు చేపట్టి తాగునీటి సరఫరాను నిర్విరామంగా కొనసాగించాలని ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్ లోనూ సరిపడా నీటిని అందిస్తున్నామని, ఎవరైనా అదనపు వాటర్ ట్యాంకులు కోరితే వాటిని కూడా అందిస్తున్నామని స్పష్టం చేశారు. మంచినీటి సరఫరా విషయంలో ఏవిధమైన ఆందోళనలు అవసరం లేదని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని అన్ని రిజర్వాయర్లలో నీటి లభ్యత, వేసవి కాలంలో తాగునీటి సరఫరాకు తీసుకున్నచర్యలపై సంబంధిత శాఖల కార్యదర్శులతో సమీక్షించారు. ఇటీవల ముగిసిన ఇంటర్ పరీక్షల స్పూర్తితో ప్రస్తుతం జరుగుతున్న పదవ తరగతి పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలని సి.ఎస్. తెలిపారు .




## దమ్ముంటే లోకల్ అభ్యర్థిని నిలబెట్టాలి

## సిఎం రేవంత్‌కు ఈటెల సవాల్

**హైదరాబాద్,మార్చి19తెలంగాణ వీణ :** సిఎం రేవంత్ రెడ్డికి నిజంగా దమ్ముంటే మల్కాజిగిరి ప్రాంతం వాడినే ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టాలని, బయటివాడిని నిలబెడితే నీ సంగతి చెప్తా అని బిజెపి ఎంపి అభ్యర్థి ఈటల రాజేందర్ హెచ్చరించారు. మల్కాజ్‌గిరి నియోజక వర్గంలో ఏర్పాటు చేసిన ఓ సమావేశంలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. మల్కాజ్‌గిరితో ఈటల కు ఏం సంబంధం అని రేవంత్ అంటుండు. మరి నీకేం సంబంధం రేవంత్. ఒక ఛాలెంజ్ వేస్తున్నా.. నీకు దమ్ముంటే ఈ ప్రాంతం వాడిని మల్కాజ్‌గిరిలో పోటీ చేయించు.

# గవర్నర్‌గా రాధాకృష్ణన్

## నేడు బాధ్యతల స్వీకరణ



**హైదరాబాద్,మార్చి19తెలంగాణ వీణ :** తమిళిసై సౌందరరాజన్ రాజీనామా చేయడంతో తెలంగాణకు కొత్త గవర్నర్‌గా ఝార్ఖండ్ గవర్నర్ (సీపీ రాధాకృష్ణన్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. కొత్త గా నియమితులైన గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ హైదరాబాద్‌కు రానున్నారు. రాత్రి 8.20 గంటలకు రాంచీలోని రాజ్ భవన్ నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి 8.40కి స్థానిక బిర్సా ముండా ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. రాత్రి 9.10కి రాంచీ ఎయిర్ పోర్టు నుంచి విమానంలో హైదరాబాద్ కు పయనం అవుతారు. రాత్రి 10.55 గంటలకు గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి రాత్రి 11.35 గంటలకు హైదరాబాద్ లోని రాజ్ భవన్ కు చేరుకోనున్నారు.

బుధవారం ఉదయం 11:15 నిలకు తెలంగాణ గవర్నర్‌గా సిపి రాధాకృష్ణన్ అదనపు బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తున్న తెలంగాణ గవర్నర్ తమిళిసై సోమవారం తన పదవికి రాజీనామా చేశారు. ఈ రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపది ముర్మం ఆమోదించారు.

## ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోల హతం

**ముంబయి,తెలంగాణ వీణ :** మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో ఎన్‌కౌంటర్ జరిగింది. మావో యిస్టులు-భద్రతా బలగాలకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో నలుగురు మావోలు చనిపోయారు. తెలంగాణ సరిహద్దు నుంచి మహారాష్ట్రలోనికి మావోయి స్టులు ప్రవేశిస్తుండగా వారిని భద్రత బలగాలు చుట్టుముట్టాయి. పోలీసుల అలికిడి విన్న మావోలు కాల్పులు జరపడంతో భద్రతా బలగాలు ఎదురుకాల్పులు జరిపారు.

# అకాల వర్షంతో రైతులకు నష్టం

## వెంటనే ఆదుకోవాలన్న హరీష్ రావు

**హైదరాబాద్,తెలంగాణ వీణ :** అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఆదిలాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, మెదక్, సిద్దిపేట, రంగారెడ్డి తదితర జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వాన అన్నదాతను అతలాకుతలం చేసిందన్నారు. పంటలు చేతికి రానున్న సమయంలో కురిసిన వడగండ్ల వాన రైతులకు కన్నీరు మిగిల్చిందని చెప్పారు. రెండు, మూడు రోజులుగా అకాల వర్షాలు కురుస్తున్నప్పటికీ ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని విమర్శించారు. వెంటనే ఎకరాకు రూ.10 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. 'ఆదిలాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, మెదక్, సిద్దిపేట, రంగారెడ్డి తదితర జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వాన అన్నదాతను అతలాకుతలం చేసింది. పంటలు చేతికి రానున్న సమయంలో కురిసిన వడగండ్ల వాన రైతులకు కన్నీరు మిగిల్చింది. వరి, మొక్కజొన్న, జొన్న పంటలతోపాటు బొప్పాయి, మామిడి సహా ఇతర ఉద్యాన పంటలు దెబ్బతినడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారు.

# ఢిల్లీ లిక్కర్ కేసులో ట్విస్ట్

## విచారణ చేస్తున్న జడ్జి ఆకస్మిక బదిలీ

**న్యూఢిల్లీ,మార్చి19తెలంగాణ వీణ :** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ కేసు విచారణలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుని విచారిస్తున్న ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు న్యాయమూర్తి నాగ్‌పాల్ బదిలీ అయ్యారు. నాగ్‌పాల్ స్థానంలో న్యాయమూర్తి కావేరీ బవేజా నియమితులయ్యారు. ఢిల్లీ హైకోర్టు జ్యుడీషియల్ సర్వీసెస్‌లోని మరో 26 మంది న్యాయమూర్తులు కూడా బదిలీ అయ్యారు. అనూహ్యంగా జడ్జి నాగ్‌పాల్ కూడా బదిలీ కావడం గమనార్హం. మరోవైపు ఎమ్మెల్సీ కవితను ఆమె సోదరుడు, మాజీ మంత్రి కేటీఆర్ కలిశారు. కవితతో భేటీ అనంతరం ఈడీ కార్యాలయం నుంచి ఆయన వెళ్లిపోయారు.

# ప్రజావాణికి తాత్కాలిక బ్రేక్



**హైదరాబాద్,మార్చి19తెలంగాణ వీణ :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తరువాత తీసుకున్న నిర్ణయాలలో ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా నిలిపివేయనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్ లోని ప్రజాభవన్ లో ప్రజావాణి కార్యక్రమానికి డిసెంబర్ శ్రీకారం చుట్టారు. అయితే ప్రజావాణి కార్యక్రమాన్ని కొన్ని రోజులపాటు నిలిపివేశారు. దేశ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ కారణంగా ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా నిలిపివేసినట్లు అధికారులు వెల్లడించారు.మే 13న రాష్ట్రంలో లోక్‌సభ స్థానాలతో పాటు సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరగనున్నాది. జూన్ 4న ఓట్లు లెక్కించి, ఫలితాలు ప్రకటించనున్నారు. ఈసీ ఎన్నికల షెడ్యూల్ ప్రకారం జూన్ 6న ఎన్నికల పక్రియ అధికారికంగా ముగుస్తుంది.

# మా అమ్మను కలిసేందుకు అనుమతించండి

## ఢిల్లీ కోర్టులో కవిత పిటిషన్

**న్యూఢిల్లీ,మార్చి19తెలంగాణ వీణ :** ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్ట్ అయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రస్తుతం ఈడీ కస్టడీలో ఉన్నారు. ఈ క్రమంలో మా అమ్మను కలిసేందుకు అనుమతించండి అం టూ న్యాయస్థానాన్ని కవిత అభ్యర్థించారు. తల్లితో పాటు కుమారులను కలుసు కునేందుకు కూడా అనుమతించాలని న్యాయస్థానాన్ని కోరారు.

# మహాత్మ జ్యోతిబాపూలే ఆలోచన విధానాన్ని నేటి తరానికి అందించాలి... డైరెక్టర్ డా. చలమల్ల



**తెలంగాణ వీణ/ఓయూ:** మహాత్మా జ్యోతిబా పూలే ఆలోచనా విధానాన్ని నేటి తరానికి అందించాల్సిన ఆవశ్యకత ఉందని ఉస్మానియా విశ్వవిద్యాలయ జ్యోతిబా పూలే రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ చలమల్ల వెంకటేశ్వర్లు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ బీసీ సంక్షేమశాఖ సహకారంతో “నేషనల్ సింపోజియం కమ్ షార్ట్ టర్మ్ రీసెర్చ్ ప్రాజెక్ట్ ప్రజెంటేషన్స్ (2023-2024)” నిర్వహించారు. మహాత్మా జ్యోతిబా పూలే లోతైన భావజాలాన్ని పరిశోధించడం, ఆధునిక సామాజిక - రాజకీయ రంగాల్లో వాటిని అన్వయించటం, విభిన్న దృక్కోణాలను అన్వేషించేందుకు విద్యార్థులు, యువత, పరిశోధకులు కృషి చేయాలని సదస్సులో వక్తలు అభిప్రాయపడ్డారు. సింపోజియం నిర్వహణకు సహకరించిన ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఓయూ వీసీ ఆచార్య డి. రవిందర్ యాదవ్, రిజిస్ట్రార్ ఆచార్య పి. లక్ష్మీనారాయణ, ఓఎస్డీ ఆచార్య బి. రెడ్యానాయక్ కు డాక్టర్ చలమల్ల కృతజ్ఞతలు తెలిపారు. మహాత్మా జ్యోతిబా పూలే ఆలోచనలు-ప్రాక్సిస్ మరియు సమకాలీన ఔచిత్యంపై అనే థీమ్ పై పలువురు పరిశోధకులు తమ పరిశోధనా పత్రాలను సమర్పించారు. వ్యవసాయంపై మహాత్మా జ్యోతిబా పూలే ఆలోచనలు, లెగసీ... సమకాలీన పరిస్థితులకు అన్వయించటం అనే అంశంపై కేరళ కొట్టాయంకు చెందిన రాజనీతి శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ అంజులిస్ కురియన్ ప్రసంగించారు. పూలే సామాజిక విప్లవ భావజాలం %--% ప్రభావం, ఆధునిక్ భారత ఆర్థిక, రాజకీయ వ్యవస్థ అనే అంశంపై బళ్లారికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఖాజా మొహినుద్దీన్ మాట్లాడారు. పూలే వ్యవసాయ హేతువాదం- సమకాలీన వ్యవసాయ రంగంపై అనే అంశంపై నిజాం కళాశాల అధ్యాపకులు డాక్టర్ సి.హెచ్ శృతి ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి యూజీసీ వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ జి. మల్లేశం హాజరయ్యారు. ప్రొఫెసర్ సిహెచ్ శ్రీనివాస్, ప్రొఫెసర్ మంగు, డాక్టర్ సయ్యదా అజీమ్ ఉన్నీసా, డాక్టర్ ఐ. ఇందిర, డాక్టర్ బి. అశోక్, డాక్టర్ అమ్మాన్యుయేల్, డాక్టర్ వి. వంశీధర్, డాక్టర్ సృజన ఇతర ప్రముఖులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వంద సంవత్సరాల చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ ప్రతిష్టను దిగజారుస్తున్న ఓయూ వీసీ రవీందర్

### వంద సంవత్సరాల పైలాన్ లో 100 పైపర్ మద్యం సీసా బాటిల్ లోగో ను పోలి ఉంది



**తెలంగాణ వీణ/ఓయూ:**
వంద సంవత్సరాల పైలాన్ నుండి వెంటనే ఆ లోగోను తొలగించాలని బహుజన విద్యార్థి సంఘాలు ఓయూ జేఏసీ డిమాండ్ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో వంద సంవత్సరాల పైలాన్ లో మద్యం సీసాను పోలి ఉన్న లోగో ను తొలగించాలి అని ఈ రోజు బహుజన విద్యార్థి సంఘాలు మరియు ఓయూ జాక్ వేల్పుల సంజయ్, కొత్తపల్లి తిరుపతి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఉస్మానియా యూనివర్సిటీ వీసీ పదవీకాలం ముగుస్తున్నకొద్దీ హడావుడి గా శిలాఫలకాలు, పైలానుల ప్రారంబోత్సవాల సందడి పెరిగిపోయింది. యూనివర్సిటీ ప్రయోజనాలు ప్రతిష్ట ఎలా ఉన్నా వ్యక్తిగత పేరు ప్రయోజనాలే మిన్నగా ఈ కార్యమాలు జరుగుతున్నాయి. ఓయూలో ఈ మధ్య ప్రారంభించిన వంద సంవత్సరాల పైలాన్ ఏర్పాటు చేయడం మాట ఎలా ఉన్నా ఆ పైలాన్ మాత్రం ఉస్మానియా యూనివర్సిటీ చరిత్ర సంస్కృతి ఏమాత్రం ప్రతిబింబించడం లేదు. అంతే కాకుండా ఆ పైలాన్ లోగో ను ఒక మద్యం బాటిల్ ను ప్రతిబింబించేలా రూపొందించి ఉస్మానియా యూనివర్సిటీ ప్రతిష్టను దిగజార్చారు. ఉస్మానియా యూనివర్సిటీ వంటి వంద సంవత్సరాల పైలాన్ ను రూపొందించేటప్పుడు ఏమాత్రం ముందుచూపు జాగ్రత్త లేకుండా హడావిడిగా పైలాన్ ను రూపొందించి ప్రాంభించడం అంటే ఉస్మానియా యూనివర్సిటీ ప్రతిష్టను దేశంలోనే కాకుండా ప్రపంచంలో కూడా అబాసుపాలు చేశారు. ఇప్పటికైనా ఓయూ వీసీ, రిజిస్ట్రార్ లు మేల్కొని వంద సంవత్సరాల పైలాన్ లో లిక్కర్ సీసాను పోలి ఉన్న లోగో ను వెంటనే తొలగించాలి. లేనియెడల బహుజన విద్యార్థి సంఘాలు మరియు ఓయూ జేఏసీ గా పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరిస్తున్నాం. ఈకార్యక్రమంలో పోమాల అంబేద్కర్, బిఎస్ఎఫ్ ఓయు అధ్యక్షుడు,భాస్కర్ కుమార్, సతీష్, ఆనంద్, యుగంధర్, కృష్ణ, సూర్యం తనిష్క, సోనీ మరియు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా ఐలేని జయరాంరెడ్డి





**తెలంగాణవీణ , హైదరాబాద్ :**
కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా ఐలేని జయరాంరెడ్డి పేరును అధిష్టానం ఖరారు చేసినట్లుగా తెలుస్తోంది. సిద్దిపేట అర్బన్ మండలం మందపల్లి గ్రామానికి చెందిన ఫార్మా కంపెనీల అధినేత జయరాంరెడ్డికి అవకాశం కల్పించాలని నిర్ణయించినట్టుగా సమాచారం. అయితే ఈ సీటును మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, బిసి నాయకుడు నీలం మధు ముదిరాజ్ ఇద్దరిలో ఒకరికి అవకాశం కల్పించే అవకాశముందని వార్తలొచ్చినా సర్వేలు మాత్రం జయరాంరెడ్డికే అనుకూలంగా వచ్చినట్టు తెలుస్తోంది. సిఎం రేవంత్రెడ్డి ఉమ్మడి మెదక్ జిల్లా నేతలతో పలు దఫాలు చర్చలు జరిపిన తరువాత జయరాంరెడ్డి అభ్యర్థిత్వాన్ని గ్రీన్సిగ్నల్ ఇచ్చినట్టుగా తెలిసింది. అధికారికంగా ఏఐసిసి ఆయన పేరు ప్రకటించాల్సి ఉందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. మెదక్ పార్లమెంట్ పరిధిలో సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్, మెదక్, నర్సాపూర్, సంగారెడ్డి, పటాన్చెరు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క మెదక్లో మాత్రమే కాంగ్రెస్ విజయం సాధించగా మిగతా ఆరు స్థానాలను బిఆర్ఎస్ కైవసం చేసుకుంది.
ముగ్గురు అన్నదమ్ములు పారిశ్రామికవేత్తలే.. మందపల్లి గ్రామానికి చెందిన జయరాంరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, వెంకట్రాంరెడ్డిలు ముగ్గురు అన్నదమ్ములు. విజయ్ ఎక్స్ ప్లోజివ్స్(గ్రానైట్ పేల్చే మందుగుండు) వంటి కంపెనీతో పాటు తులసీ ఆసుపత్రి, ఫార్మా కంపెనీలు ఉన్నాయి. ఫార్మా కంపెనీల అధినేతగా జయరాంరెడ్డి ప్రత్యేకంగా గుర్తింపు పొందారు. ఉమ్మడి మెదక్ జిల్లాతో ఆయనకు ప్రత్యేక అనుబంధం ఉందని ఆయన ఎంపిక బాగుంటుందని జిల్లా నేతలు అధిష్టానానికి సూచనలు చేసినటు పారీ వరాల ద్వారా తెలిసింది.

# భారత రాష్ట్ర సమితి పార్టీ లో చేరిన మంద శ్యామ్ స్వేరో





**తెలంగాణ వీణ /వరంగల్ ప్రతినిధి**
ఎర్రవల్లి ఫార్మ్ హౌస్ లో నిన్న రాత్రి డాక్టర్ ఆర్ స్ ప్రవీణ్ కుమార్ జాయినింగ్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి బిఅర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేతుల మీదుగా కండువా కప్పుకొనిబి అర్ ఎస్ పార్టీలో జాయిన్ కావడం జరిగిందిమంద శ్యామ్ గతంలో బీఎస్ పీ లో వరంగల్ జిల్లా అద్యక్షులు పార్లమెంట్ ఇంఛార్జి గాస్వేరోస్ నెట్వర్క్ లో స్వేరో సర్కిల్ ఫౌండర్ మెంబర్ గాస్వేరో సర్కిల్ రాష్ట్ర అధ్యక్షులుగా పని చేసారుడాక్టర్ ఆర్ యస్ ప్రవీణ్ కుమార్ కి గత 10 సంవత్సరాలుగా ప్రధాన అనుచరునిగా కొనసాగుతున్నారు

## భారత జాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటిన యుగపురుషుడు... యువతకు ఆదర్శప్రాయుడు... ప్రపంచం మెచ్చిన జన నేత...భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ .



**తెలంగాణ వీణ/తార్నాక:** విశ్వ నాయకుడు సోమవారం జగిత్యాలలో నిర్వహిస్తున్న విజయ సంకల్ప సభకు ముఖ్య అతిథిగా వెల్లుతున్నా ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ బీజేపీ డివిజన్ అధ్యక్షులు బేగంపేట ఎయిర్ పోర్ట్ లో కలిసి వీడ్కోలు పలికారు. ఈ అవకాశం దొరకడం నా అదృష్ణగా భావిస్తూ..మహా నాయకుని ముందు నిలబడి నమస్కరించడం నా జీవితం ధన్యంగా భావిస్తునాన్ని తర్నాక బీజేపీ అధ్యక్షుడు రాముూవర్మ తెలిపారు.
ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి , జిల్లా అధ్యక్షులు బురుగుల శ్యామ్ సుందర్ గౌడ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ సారంగపాణి , అసెంబ్లీ కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి , మరియు డివిజన్ సీనియర్ నాయకులకు, జిల్లా నాయకులకు అందరికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# నా జీవితం మొత్తం కార్మికులతోనే, కార్మికులకు న్యాయం చేయడమే నా లక్ష్యం

## -బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్

**కుత్బుల్లాపూర్** నియోజకవర్గంలోని గాంధీనగర్ ఇండస్ట్రీ ఏరియాలో “శ్రీ సవిటర్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్” కంపెనీలో సిహెచ్ వెంకట్ రావు అనే కార్మికుడు గత ఏడు సంవత్సరాల నుంచి పనిచేసేవారు, కొన్ని అనివార్య కారణాలవల్ల కంపెనీ మానేయడం జరిగింది... వెంకట్ రవ్ అనే కార్మికుడికి రావాల్సిన గ్రాడ్యుయేట్ ఇవ్వకపోవడంతో పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని అడిగి విసుగు చెందిన కార్మికుడు తనకు తెలిసిన వారి ద్వారా బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని తన ఆఫీస్ వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి



వివరించారు..వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్ హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడికి రావలసిన ఏడు సంవత్సరాల గ్రాడ్యుయేట్ రూపాయలను ఇప్పించారు... కార్మికుడు మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్,సుదర్శన్,జగన్,ప్రేమ్,బాబు రావు,తదితరులు పాల్గొన్నారు..

# ప్రయాణంలో పోగొట్టుకున్న మహిళ బంగారాన్ని రికవరీ చేసిన బాచుపల్లి పోలీసులు



**తెలంగాణ వీణ/బాచుపల్లి** ఖమ్మం నుండి హైదరాబాద్ ప్రయాణం చేస్తున్న కవిత అనే మహిళ ప్రగతి నగర్లో ఆర్టీసీ బస్సు ఎక్కి బాచుపల్లి లోని విజేత సూపర్ మార్కెట్ బస్ స్టాప్ వద్ద బస్సు దిగి తన కూతురు ఇంటికి వెళ్ళే మార్గ మద్యలో తన వద్ద ఉన్న 4 తులాల బంగార ఆభరణాలు కలిగిన బ్యాగును పోగొట్టుకుంది. ఈ మహిళ బాచుపల్లి పిఎస్ నందు ఫిర్యాదు ఇవ్వగా పోలీసులు విచారణ జరిపి 2 గంటల వ్యవదిలో ఆమె 4 తులాల బంగారు ఆభరణాలు కలిగిన బ్యాగును స్వాధీనం చేసుకొని తిరిగి బాధితురాలుకి అందజేసినట్లు సీఐ ఉపేందర్ రావు తెలిపారు. బాచుపల్లి పోలీసులు చేసిన మంచి పనికి డీసీపీ బాలానగర్, ఏసీపీ కూకట్పల్లి కేసును ఛేదించిన సిబ్బందిని అభినందించారు.

## విశ్వ గురువు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి వీడ్కోలు తెలిపిన, బండారు వెంకట్రావు, రెడ్డి గారి దేవేందర్ రెడ్డి



**తెలంగాణ వీణ / ఉప్పల్**
గత మూడు రోజుల నుండి తెలంగాణ పర్యటనలో భాగంగా విశ్వ గురువుగా ప్రపంచ ప్రజల మన్ననలు పొందుతూ , మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ పర్యటనను ముగించుకొని నిన్న అనగా సోమవారం మధ్యాహ్నము బేగంపేట ఎయిర్పోర్ట్ లో ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. వారికి ఎయిర్పోర్ట్లో పర్యటన ముగించుకుని వెళుతున్న సందర్భంగా రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు బండారు వెంకట్రావు, ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు రెడ్డి గారి దేవేందర్ రెడ్డి మోడీ ని కలిసి వీడ్కోలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వ గురువు మన దేశ ప్రధానమంత్రిని కలుసుకోవడం పూర్వజన్మ సుకృతం అని, ఈ సందర్భంగా మాకు అవకాశం కల్పించిన రాష్ట్ర పార్టీకి, రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలియజేస్తున్నానము అని తెలిపారు.

## ఉద్యోగులు సమన్వయంతో పని చేయాలి ఉద్యోగ సంఘాలు వెల్లడి



**తెలంగాణ వీణ ఏలూరు రూరల్ మార్చ్ 19**
ఉద్యోగులందరూ సమక్యంగా పనిచేసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పటిష్ట పరచడానికి కృషి చేయాలని అప్పుడే మన సమస్యలన్నీ పరిష్కరించబడతాయని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ %ఖ . =%. సూర్యనారాయణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గోంతి ఆస్కరరావు సూచించారు ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణం లో ఉన్న డాక్టర్స్ బిల్డింగ్ లో జిల్లా స్థాయి కార్యవర్గ సమావేశం లో మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగుల పట్ల సానుకూల దృక్పథంతో ఉండి వారి సమస్యలన్నీ పరిశీలించాలని తద్వారా ఉద్యోగులు మన్న ల్ని పొందాలని, క్షేత్రస్థాయిలో సంఘాలను బలోపేతం చేయాలనిసూచించారు,సంఘ పటిష్టపరచడానికి తగు సూచనలు సలహాలు తీసుకొని, నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొంటారనిచెప్పారు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఉద్యమాల పురటి గడ్డని కేర్ సూర్యనారాయణ గారు సూచించారు వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని,సచివాలయ ఆరోగ్య కార్యకర్తలును గ్రేడ్ -2 చెయ్యాలని, యాప్ ల భారము తగ్గించాలని, మిగిలిపోయిన కాంట్రాక్టు ఉద్యోగలను రెగ్యులర్ చేయాలని సూచించారు వివిధ డిపార్ట్మెంట్ ల విషయాలుపై చర్చించారు %ఞ్రా+జూా% జిల్లా అధ్యక్షులు నల్లా అప్పారావు, జిల్లా కార్యదర్శి %చీూఎ% రామకృష్ణ, జె. గోవిందరావు, %ఞ్రా+జూా% స్టేట్ కార్యదర్శి రమేష్ %జతీశీ% సంఘ అధ్యక్షులు రాంబాబు మిగతా నాయకులు మాట్లాడారు కార్యక్రమంలో జిల్లా రాష్ట్ర స్థాయి తాలూకా నాయకులు పాల్గొన్నారు

## 138 కేజీల నిషేధిత గంజాయి పట్టివేత

**అశ్వాపురం: మార్చి, 19** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,
అశ్వాపురం మండల పరిధిలోని గొల్లగూడెంలో సీఐ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఆవాహన తనిఖీల్లో కారులో 138 కేజీల గంజాయి లభ్యమైంది. తరలిస్తున్న గంజాయి రూ. 34 లక్షల విలువ ఉంటుందని పోలీసులు తెలిపారు. చింతూరు నుండి మహారాష్ట్ర కు తరలిస్తుండగా పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేశారు. గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్ చేసి కారు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసిన అనంతరం నిందితులను రిమాండ్ తరలించారు.

## అంగన్వాడి కేంద్రంలో పోషణ మాస కార్యక్రమం

**పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం - ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీమతి**

**తానూర్ మార్చ్ 19** పౌష్ఠికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం కల్గి ఉంటుందని ప్రతి ఒక్కరు పౌష్టికాహరం తప్పక తీసుకోవాలని ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీమతి అన్నారు.
మండల కేంద్రమైన తానూర్ లోని 5వ అంగన్వాడి కేంద్రంలో మంగళవారం పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా సూపర్వైజర్ శారద గర్భిణీలకు చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముధోల్ ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీమతి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ పౌష్ఠికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం కల్గి ఉంటుందని ప్రతి ఒక్కరు పౌష్టికాహరం తప్పక తీసుకోవాలని,చిరుధాన్యాలు తీసుకోవడం వల్ల గర్భిణీలకు ఆరోగ్యానికి మేలు కలగడమే కాకుండా కడుపులో బిడ్డ కూడా ఆరోగ్యంగా వుంటుందని అన్నారు. ఈ చిరుధాన్యాల వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయన్నారు. అనంతరం పోషణ మాస ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శారద,కార్యదర్శి జాదవ్ జాలం సింగ్,అంగన్వాడి టీచర్ వందన,హెల్పర్ రాణి,గర్భిణీ స్త్రీలు,చిన్నారులు,తదితరులు, పాల్గొన్నారు

# ఎన్నికల ప్రవర్తనా నియమావళి మరింత పటిష్టంగా అమలు చేయాలి

**ఫ్లైయింగ్ స్వాడ్, ఎంసిసి బృందాలు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించాలి..**
**సి విజల్ ద్వారా అందే పిర్యాదులు సకాలంలో పరిష్కరించాలి....**
**జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్.**





**తెలంగాణ వీణ ఏలూరు.రూరల్19.**ఏలూరు,ఎన్ని కల ప్రవర్తనా నియమావళిని నిష్పక్షపాతంగా మరింత కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ రిటర్నింగ్ అధికారులను,సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జెసి బి.లావణ్య వేణి తో కలిసి ఎన్నికల అధికారులు, సిబ్బందితో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలును ప్రతిరోజు పర్యవేక్షిస్తూ ఎక్కడా ఉల్లంఘనలకు ఎక్కాడా తావులేకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనకు సంబంధించి అందిన పిర్యాదులపై తక్షణం విచారణ చేసి తీసుకున్న చర్యలపైనివేదిక సమర్పించాలన్నారు. సి విజలెన్స్ ద్వారా అందిన పిర్యాదులను పరిశీలించి వాటిని చదివి అందుకు సంబంధించి తీసుకున్న చర్యలను నివేదించాలన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనపై అందిన పిర్యాదులను నియోజకవర్గ స్థాయిలోనే పరిష్కరింపపడాలని అప్పుడే ప్రజల్లో అధికారులపై మరింత విశ్వాసం పెరుగుతుందన్నారు. వివిధ ప్రచార మాధ్యమాల్లో వచ్చే ప్రతికూల వార్తలపై స్పందిస్తూ 24 గంటల్లో వాటిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ సంబందిత అధికారులకు స్పష్టంచేశారు. సార్వత్రిక ఎన్నికల షెడ్యూలు విడుదలైన సం దర్భంగా ఏలూరు జిల్లాలో పోలీస్ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన 8 చెక్ పోస్టుల్లో 3 షిఫ్టుల ద్వారా సిబ్బంది పర్యవేక్షిస్తారని అన్నారు. దీనికి సంబంధించిన సిసి కెమేరాలను చెక్ పోస్టులలో అమర్చి టెలికాస్ట్ ద్వారా కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎంసిసి పర్యవేక్షణకోసం నియమించిన ఎంసిసి ఆయా బృందాలు రెగ్యులర్ గా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి రోజువారీ రిపోర్టును కలెక్టరేట్ కు సమర్పించాలన్నారు.
ప్రభుత్వ కార్యా ల య భవనాలు, ప్రభుత్వ అండర్ టేకింగ్ భవనాలు, ప్రైవేటు భవనాలపై ఎటువంటి రాజకీయ పార్టీల హెూర్డింగ్స్ , పోస్టర్స్ ఏర్పాటు చేయకూడదని ఉంటే వెంటనే తొలగించాలని ఆదేశాలు ఇచ్చారు. జిల్లాలోని ఆయానియోజకవర్గాలకు సంబంధించి రూపొందించిన ఎలక్షన్ మేనేజ్ మెంట్ ప్లాన్ మరోమారు పరిశీలించుకొని ఇంకా ఏమైనా జతపరచివలసి వుంటే చేసి వాటిని సమర్పిం చాలన్నారు. ఎన్నికల విధులకు కేటాయించిన పోలింగ్ అధికారుల శిక్షణా తరగతులు నిర్వహణపై సమా వేశంలో కలెక్టర్ చర్చించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి, ఐటిడిఏ పివో ఎం. సూర్యతేజ, ట్రైనీ కలెక్టర్ టి. శ్రీపూజ, డిఆర్ఓ డి. పుష్పమణి,ఆయా నియోజక వర్గాల రిటర్ని ంగ్ అధికారులు ఎన్. ఎస్. కె.ఖాజావలీ,యం. ముక్కంటి, కె. అద్ద య్య, వై.భవాని శంకరీ,కె.భాస్కర్, జెడ్పి సిఇఓ కె.ఎస్.ఎస్. సుబ్బారావు, జిల్లా పంచాయతీ అధికారి టి.శ్రీనివాస్ విశ్వనాథ్,నగర పాలక సంస్థ కమిషనర్ ఎస్.వెంకట కృష్ణ, కలెక్టరేట్ ఏవో కె.కాశీ విశ్వేశ్వరరావు హాజరయ్యా

## వృత్తి పట్ల బాధ్యత అంకిత భావం

**అన్నపురెడ్డిపల్లి మార్చి 19//**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డి పల్లి మండలం లో ప్రజలతో ఫ్రెండ్లీ పోలీసింగ్ కు నిదర్శనమై వృత్తి పట్ల బాధ్యత అంకిత భావం ఉన్నతాధికారుల పట్ల విధేయత కలిగి ఉన్నటువంటి ఉద్యోగులు ఏ ప్రదేశంలో విధులు నిర్వహించిన సంతృప్తికరమైన జీవితం గడుపుతారని అన్నపురెడ్డిపల్లి ఎస్ ఐ షాహీన పేర్కొన్నారు. ఎస్ఐగా బాధ్యతలు నిర్వర్తించి వి ఆర్ కు బదిలీ అయిన సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీ సర్వసాధారణమని తాము ఎక్కడ విధులు నిర్వహించిన అంకిత భావంతో వృత్తి ధర్మాన్ని నిర్వర్తించి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆమె సూచించారు. కాలానుగుణంగా ఎన్నో మార్పులు సమాజంలో వస్తున్నాయని సమయాన్ని సందర్భాన్ని బట్టి విధులు నిర్వర్తించాలని

## పాపకొల్లు కూసి కుంట చెరువులో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు సౌకర్యాలు ఏవి

**జూలూరుపాడు మార్చి,19:** గ్రామీణ ప్రాంతాల్లో పేదల వలసలను నివారించి ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో 2005 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది. కూలీలకు సంవత్సరంలో వంద రోజులు పని కల్పించడంతోపాటు పని ప్రదేశాల్లో ఎండ నుంచి రక్షణ కల్పించేందుకు గుడారాలు, పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు విష కీటకాలు కాటు వేస్తే ప్రథమ చికిత్స చేసేందుకు అవసరమైన ప్రథమ చికిత్స కిట్టు, తాగునీటి సౌకర్యం, పనిముట్లకు డబ్బులు చెల్లింపు, వేసవి బత్యం వంటి సౌకర్యాలు కల్పించాల్సి ఉంది. జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామంలోని కూసి కుంట చెరువులో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు ఎటువంటి సౌకర్యాలు కల్పించకుండా, కనీసం మంచినీటి సౌకర్యం కూడా కల్పించని పరిస్థితి నెలకొన్నాయి.

# మల్కాజ్ గిరి అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య నేతలు, కార్యకర్తల పరిచయ కార్యక్రమం





**తెలంగాణ వీణ /ఉప్పల్,** మల్కాజ్గిరి అసెంబ్లీ నియోజకవర్గ బి.ఆర్.ఎస్ ముఖ్య నేతల కార్యకర్తల పరిచయ కార్యక్రమము హాజరైన మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మల్కాజ్ గిరి లోక్ సభ బీఅర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, రావుల అంజయ్య, సీనియర్ నేతలు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మహిళ, యువజన నేతలు, కార్యకర్తలు, రాగిడి లక్ష్మారెడ్డికి మల్కాజ్ గిరి ప్రజలు మద్దతుగా నిలిచి భారీ మెజారిటీతో గేలిలిపించుకుందం- మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ప్రభుత్వం ఏకపక్షంగా,నియంతృత్వంగా వ్యవహరిస్తూ అక్రమ కేసులు పెడుతుంది -మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఎన్ని అక్రమ కేసులు పెట్టిన..ప్రజల కోసం పోరాటం చేస్తా -మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, అధికార పార్టీ నేతలు పేదల ఇళ్లు కొల్లగొడుతున్నారు, కబ్జాలు చేస్తున్నారు -మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి జాతి నిర్మాణం జరిగేలా బీఅర్ఎస్ పాలన జరిగింది మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి,రాజ్యాంగాన్ని అనుసరించకుండ ఎమ్మెల్యేను అవమానిస్తున్నారు - మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి,కాంగ్రెస్ నేతలకు పాలన చేతకాకుంటే ఇంట్లో కూర్చోవాలి - మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి%అ%కాంగ్రెస్, బీజేపీలు మాకు పోటీయే కాదు - రాగిడి లక్ష్మారెడ్డి, మల్కాజ్ గిరి లోక్ సభ ఎన్నికల్లో 3 లక్షలకు పైగా ఓట్ల భారీ మెజారిటీతోగెలువబోతున్నం రాగిడి లక్ష్మారెడ్డి,కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలకు వారెంటి లేదు -రాగిడి లక్ష్మారెడ్డి, ఎన్నికల హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలమైంది - రాగిడి లక్ష్మారెడ్డి, రాగిడి లక్ష్మా రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ముక్త కంఠంతో నినదించిన మల్కాజ్ గిరి గులాబీ సైన్యంమినీ ఇండియా గా అందరికీ తెలిసిన మల్కాజ్ గిరి లోక్ సభకు నన్ను ఎంపీ అభ్యర్థిగా ఎంపిక చేసిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, మాజీమంత్రి మల్లారెడ్డి, పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ప్రత్యేక ధన్యవాదాలు- మల్కాజ్ గిరి లోక్ సభ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి,పార్టీకి ద్రోహం చేసిన మైనంపల్లిని ఎన్నికల్లో ఓడించేందుకు అహరిన్షలు పనిచేసిన బీఅర్ఎస్ కార్యకర్తలు, సీనియర్ లీడర్లు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మహిళ, యువజన నాయకులు, ఉద్యమకారులకు వందనాలు-మల్కాజ్ గిరి లోక్ సభ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి వరుసగా మూడు సార్లు బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టిన మల్కాజ్ గిరి ప్రజలు..లోక్ సభ ఎన్నికల్లో కూడా అదే ఒరవడిని కొనసాగించాలని కోరుతున్నాను-మల్కాజ్ గిరి లోక్ సభ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి,10 ఏళ్ల బీఅర్ఎస్ పాలనలో అనేక అభివృద్ధి పనులు చేపట్టాం..ఇంకా చాలా అభివృద్ధి చేయాల్సి ఉంది-మల్కాజ్ గిరి లోక్ సభ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి,గతంలో ఉన్న ఎమ్మెల్యే పట్టించు కోకపోవడంతో మల్కాజ్ గిరి అభివృద్ధి ఆగిపోయింది- మల్కాజ్ గిరి లోక్ సభ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, మల్కాజ్ గిరి అసెంబ్లీ పరిధిలో అనేక సమస్యలు మనకు కనిపిస్తున్నాయి-మల్కాజ్ గిరి లోక్ సభ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి
ఇప్పటికే మల్కాజ్ గిరి అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తో కలిసి నేను భాగస్వామి నవుతా- మల్కాజ్ గిరి లోక్ సభ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ప్రధానంగా రైల్వే గేట్లు, రైల్వే అండర్ బ్రిడ్జిల కొరత, గుంతలమయమైన రోడ్లు, తీవ్రంగా ఉన్న డ్రైనేజీ సమస్య, అభివృద్ధికి నోచుకోని బస్తీలు, మిలటరీ ఏరియాలోని రోడ్ల విషయంలో తీవ్ర ఇబ్బందులు-మల్కాజ్ గిరి లోక్ సభ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి,మచ్చ బొల్లారం డివిజన్ తీవ్ర వెనుకబాటుకు గురైంది. స్కూళ్లలో మౌలిక సదుపాయాలు లేవు-మల్కాజ్ గిరి లోక్ సభ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, తాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తా- మల్కాజ్ గిరి లోక్ సభ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, చెరువుల్లో పూడికతీత తీసి..వాకింగ్ ట్రాక్ లను అభివృద్ధి చేస్తా- మల్కాజ్ గిరి లోక్ సభ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి,గతంలో ఎంపీగా పనిచేసిన రేవంత్ రెడ్డి మల్కాజ్ గిరిలో ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేదు. ప్రజలకు అందుబాటులో లేడు మల్కాజ్ గిరి లోక్ సభ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి,ఇక బీజేపీకి ఇక్కడి సమస్యలపై అసలే అవగాహన అసలే లేదు
సెటిలర్స్ కు అండగా ఉంటా వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా - మల్కాజ్ గిరి లోక్ సభ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి,ఎల్ ఆర్ ఎస్ రెగ్యులర్ కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వస్తాను - మల్కాజ్ గిరి లోక్ సభ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిమీ కుటుంబంలో ఒక సభ్యుడిగా భావించి, మల్కాజ్ గిరి ఎంపీగా గెలిపిస్తే మీకు రుణపడి ఉంటా - మల్కాజ్ గిరి లోక్ సభ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి,

# అందుబాటులోకి సి విజిల్ యాప్


## అక్రమాలపై నేరుగా ఫిర్యాదు చేసే సౌలభ్యం




**న్యూఢిల్లీ,మార్చి19:** ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన మరుక్షణం నుంచే 'సి విజిల్' యాప్ అందుబాటు లోకి తెచ్చింది. ఎన్నికల ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయాలంటే సరైన సాక్ష్యాధారాలు ఉండాలి. అలాంటి సాక్ష్యాలను కేంద్ర ఎన్నికల సంఘం(ఇఅ) ముందు ఉంచడమే ఈ యాప్ లక్ష్యం. అక్రమాలకు సంబంధించిన ఫొటో లేదా వీడియో లేదా ఆడియో రూపంలో రికార్డ్ చేసి యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. ఫిర్యాదు చేసిన 5 నిమిషాల్లో ఎన్నికల అధికారులు రంగంలోకి దిగుతారు. దీనిపై విచారణ చేపట్టి 100 నిమిషాల్లో సదరు ఫిర్యాదుపై కచ్చితమైన చర్యలు తీసుకుంటారు. దీన్ని పౌరులు ఎవరైనా వినియోగించవచ్చు. పార్టీలకు అతీతంగా ఎవరు అవినీతికి పాల్పడినా ఈ యాప్(ంఖఖ)లో ఫిర్యాదు చేయవచ్చు. సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదలైన వెంటనే అన్ని వ్యవస్థలు ఎన్నికల కమిషన్ పరిధిలోకి వెళ్లిపోతాయి. ఎక్కడైనా అధికార పార్టీకి వ్యవస్థలు అనుకూలంగా ఉండకుండా అందరికి సమాన అవకాశాలు కల్పించేలా చేస్తుంది ఈసీ. ఈ క్రమంలోనే ప్రజలకి కూడా కొన్ని అధికారాలు ఇస్తోంది ఎన్నికల సంఘం. మీ ప్రాంతాల్లో అక్రమాలు జరిగినా అధికార దుర్వినియోగం కానీ, లేదా డబ్బుల పంపిణీ, ఇతర ప్రలోభాలు జరిగినా ఎన్నికల సంఘం దృష్టికి తీసుకురావచ్చు. అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ప్రత్యేక వ్యవస్థలను ఏర్పాటు చేసింది. ఇందులో పౌరులను సైతం భాగస్వాములను చేస్తోంది. 'సి విజిల్'యాప్ ద్వారా అందరి అక్రమాలు వెలుగులోకి తీసుకొచ్చే అవకాశం కల్పించింది.

# సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు

## చంద్రబాబుకు ఇసి నోటీసులు



**అమరావతి,మార్చి19:** ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎపి రాజకీయాలు మరింత వేడెక్కుతున్నాయి. ముఖ్యమంత్రి జగన్ పై టిడిపి సోషల్ మీడియా అభ్యంతర కర పోస్టులు చేస్తోందని, ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తోందని ఎమ్మెల్సీ అప్పిరెడ్డి ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఫేస్ బుక్, ట్విట్టర్, యూట్యూబ్ ద్వారా జగన్ వ్యక్తిత్వంపై దాడి చేసే విధంగా ప్రచారం చేస్తోందని ఫిర్యాదులో ఆరోపించారు. అప్పిరెడ్డి ఫిర్యాదు మేరకు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి టిడిపి అధినేత చంద్రబాబుకు నోటీసులు ఇచ్చారు. దీంతో 24 గంటల్లోగా అసభ్యకర పోస్టులను తొలగించాలని సీఈవో ఆదేశించారు.

# కెసిఆర్ లక్ష్యంగా రాజకీయ కుట్రలు

## కవిత అరెస్ట్ ఉద్దేశ్యం ఇదే కనిపిస్తోంది మాజీమంత్రుల విమర్శలు

**హైదరాబాద్,మార్చి19:** బ్యాంక్‌లకు లక్షల కోట్లు ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయిన వారిని వదిలి కేవలం రాజకీయ కక్షతో కెసిఆర్‌ను అణచివేయాలన్న కుట్రతోనే కవితను అరెస్ట్ చేశారని మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ టార్గెట్‌గానే ఇవన్నీ జరుగుతున్నాయన్నారు. అధికారంలో ఉన్నామని భయ భ్రాంతులకు గురిచేసి పార్టీలో చేర్చుకుంటామంటే కుదరదన్నారు. అసమానతలు, అణిచివేత ఉన్నందునే నక్సల్ బరి నుంచి తెలంగాణ ఉద్యమం వరకు పుట్టుకొచ్చాయని చెప్పుకొచ్చారు. ఈ గడ్డపై మరో ఉద్యమం పుట్టడం ఖాయమన్నారు. అన్ని వర్గాలను కడుపులో పెట్టుకుని కాపాడుకుంది కేసీఆర్ మాత్రమే అని శ్రీనివాస్‌గౌడ్ స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి విర్రవీగే మాటలు మానుకోవాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వ్యాఖ్యలు చేశారు. గత సీఎం కేసిఆర్ తప్పు చేసినట్లు చెప్పడం మూర్ఖత్వమన్నారు. ఎంక్వైరీల పేరుతో గత పథకాలు ఎగ్గొడుతున్నారన్నారు. దళిత బంధు, గొర్రెల పంపిణీ ఆపేశారని మండిపడ్డారు. ఇస్తరో ఇవ్వరో ఆ వర్గాలకు సమాధానం చెప్పాలన్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా సీఎం చిల్లరగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి భాషపై క్రిమినల్ కేసుపెట్టి జైల్‌కు పంపాలని కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు.

# వీధికుక్కల బీభత్సం

## ఒకేరోజు ఏడుగురు చిన్నారులపై దాడి



**నాగర్‌కర్నూలు,మార్చి19:** రాష్ట్రంలో వీధికుక్కల స్వైర విహారం చేస్తున్నాయి. మనుషులు, పశువులపై దాడి చేస్తూ బీభత్సం సృష్టిస్తున్నాయి. తాజాగా నాగర్‌కర్నూలు జిల్లాలో వీధి కుక్కలు ఒక్క రోజే ఏడుగురుచిన్నారులపై దాడి చేశాయి. గాయపడిన చిన్నారులను హాస్పిటల్స్‌లో చేర్పించారు. కాగా, అధికారులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుక్కలు ఎప్పుడు ఎవరిపైనా దాడి చేస్తాయోనని భయాందోళనలకు గురవుతున్నారు.

# ప్రచార ప్రసార మాధ్యమాల్లోని పెయిడ్ ఆర్టికల్స్ పై గట్టి నిఘా

తెలంగాణ వేణు ఏలూరు రూరల్ మార్చి 19

**తాజా మార్గదర్శకాలపై ప్రచార మాధ్యమాలు సమగ్ర అవగాహన కలిగియుండాలి...**
**ఎంసిఎంసి అనుమతి పొందిన పిదపే పొలిటికల్ అడ్వర్టైజ్ మెంట్ల ప్రచారం చేయాలి...**
**జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి.**



ఏలూరు,మార్చి,19 : ఎన్నికల ప్రవర్తనా నియమావళికి ఎటువంటి ఉల్లంఘనలు జరగకుండా ఎన్నికల రాజకీయ ప్రకటనలు ప్రసారం చేయాలనీ జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు జిల్లా అదనపు ఎన్నికల అధికారి శ్రీమతి బి. లావణ్య వేణి కేబుల్ ఆపరేటర్ లకు సూచించారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశ మందిరంలో మంగళవారం త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నేపద్యంలో ప్రచార మాధ్యమాలు, కేబుల్ ఆపరేటర్లు అనుసరించాల్సిన విధి విధానలను వివరించేందుకు జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి అధ్యక్షతనసమావేశం జరిగింది. సమావేశంలో ఏలూరు జిల్లాలోని కేబుల్ ఆపరేటర్లు, ఎం సి ఎం సి కమిటీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేసీ బి.లావణ్య వేణి మాట్లాడుతూ ప్రచార మాధ్యమాల్లో ప్రచురితము మరియు ప్రసారమయ్యే పెయిడ్ ఆర్టికల్స్ పై గట్టి నిఘా ఉంటుందని ఈ విషయంలో ప్రచార మాధ్యమాల ప్రతినిధులు ఎంతో అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ప్రచార మాధ్యమాలు అనుసరించాల్సిన విధి విధానాపై భారత ఎన్నికల కమీషన్ జారీ చేసిన తాజా మార్గాదర్శకాలు, చట్టాలు మరియు భారత ఉన్నత న్యాయస్థానం జారీ చేసిన ఆదేశాల అనుగుణంగా మీడియా యూనిట్లు ప్రవర్తించాలని కోరారు. సార్వత్రిక ఎన్నికలలో పాల్గొనే అభ్యర్థుల రాజకీయ ప్రకటనలు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచార ప్రకటనలు పరిశీలించేందుకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీని నియమించడం జరిగిందన్నారు.

ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులకు సంబంధించి ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ అనుమతి పొందిన రాజకీయ ప్రకటనలను మాత్రమే ప్రసారం చేయాలన్నారు. ప్రింట్ మీడియా లో పోలింగ్ ముందు రోజు మరియు పోలింగ్ రోజున ప్రచురించే ప్రకటనలకు ఎంసిఎంసి ద్వారా తప్పనిసరిగా అనుమతి తీసుకోవలసి ఉంటుందన్నారు. ప్రకటనలలో కుల, మత, భాషాపరమైన, అంశాలు ఉండకూడదన్నారు. ప్రకటనలలో ఇతరులను కించపరిచే అంశాలు, సమాజంలోని వివిధ వర్గాలు, ప్రజలు, కుల,మత పరమైన విమర్శలు, విద్వేషాలను రగిల్చే, దేశ సార్వభౌమాధికారానికి భంగం కలిగించే ఉండకూడదన్నారు అనుమతించిన ప్రసార అంశాలు కాకుండా వాటికి అదనంగా వేరే అంశాలు జతచేసి ప్రసారం చేయకూడదన్నారు. ప్రకటన అనుమతి కోసం అభ్యర్థి దరఖాస్తు చేస్తారని, ప్రసార అంశాలను ప్రసార తేదీకి మూడు రోజులు ముందుగా ఎంసిఎంసి వారికి అనుమతి నిమిత్తం అందజేయాలన్నారు. ఎన్నికలలో పోటీ చేసి అభ్యర్థులు ఎలక్ట్రానిక్ మీడియా లో ప్రకటనలకు అనుమతుల కోసం నిర్దిష్ట దరఖాస్తు లో దరఖాస్తు చేసుకోవలసి ఉంటుందన్నారు. ఏ ఏ తేదీలలో ప్రసారం చేస్తారో%బ% దరఖాస్తులో తెలియజేయవలసి ఉంటుందన్నారు. అనుమతి పత్రంలో తెలియజేసిన తేదీలలో మాత్రమే ప్రసారం చేయాలనీ, ప్రసారం చేసే వీడియోలో అనుమతి అనుమతి పొందిన ఆర్డరు కాపీ నెంబరు ను కూడా సంబంధిత ప్రకటన, ప్రచారంలో ముద్రించవలసివుంటుందన్నారు. ఈ విషయాన్ని అన్ని ప్రచార మాధ్యమాలు తప్పనిసరిగా గమనించాలని కోరారు. వివాదాస్పద సమాచారాన్ని పూర్తిగా ధృవీకరించిన అనంతరమే ప్రసారం చేయాలనీ, రూమర్లు, అనధికార సమాచారాన్ని వ్యాప్తి చేసేవారిపై సెక్షన్ -126 (1)బి ప్రజా ప్రాతినిద్యచట్టం 1951 ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జేసీ హెచ్చరించారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనలకు విరుద్ధంగా రాజకీయ ప్రకటనలు ప్రసారం చేస్తే సంబంధిత కేబుల్ ఆపరేటర్లపై చర్య తీసుకుంటామన్నారు. ఎంసిఎంసి అనుమతి లేకుండా చేసే ప్రకటనలు ఎన్నికల నియమావళికి విరుద్ధంగా పరిగణిస్తూ చట్టప్రకారం తగుచర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి లోక్ సభ అభ్యర్థి రూ.95 లక్షలు, శాసన సభ అభ్యర్థి రూ.40 లక్షల మేర వ్యయం చేసేందుకు అమమతి ఉందన్నారు. ఎంసిఎంసి ఎన్నికలలో పాల్గొనే అభ్యర్థులు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలలో చేసే ప్రచార ఖర్చులను అభ్యర్థుల ఎన్నికల ఖర్చులో చేర్చేందుకు సంబంధిత రిటర్నింగ్ అధికారులకు వివరాలు సమర్పిస్తుందన్నారు. పెయిడ్ న్యూస్ అంశాన్ని సునిచితంగా పరిశీలించజడం జరుగుతుందన్నారు. నిర్ధేశించిన పెయిడ్ న్యూస్ ను గణించి ఆవ్యయాన్ని సంబంధిత అభ్యర్థి ఖాతాలో జమచేయడం జరుగుతుందన్నారు. త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో ఎంతో పారదర్శకంగా నిర్వహించే విషయంలో మీడియా సహకరించాలని జేసీ విజ్ఞప్తి చేశారు. అదే విధంగా ఎన్నికల ప్రచారానికి సంబంధించి ముద్రించే కరపత్రాలు తదితరాలపై తప్పనిసరిగా ప్రింటింగ్ ప్రెస్ పేరు, ప్రతుల సంఖ్య ముద్రించియుండాలని లేనిఎడల అటువంటి వాటిని గుర్తించి సంబంధిత ప్రింటర్స్ కు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ,యం సి యం సి సభ్యులు కే.బాబ్జి, జిల్లా పౌర సంబంధాధికారి ఆర్.వి.ఎస్. రామచంద్రరావు, ఎంసిఎంసి సభ్యులు వి. మధుసూర్య ప్రకాష్, రెహ్మాన్ అలీ ఖాన్, జిల్లాలోని కేబుల్ ఆపరేటర్ లు పాల్గొన్నారు

# తమిళనాట కాలుమోపే లక్ష్యం

## నాలుగైదు ఎంపి సీట్లపై బిజెపి గురి పావులు కదుపుతున్న కాషాయదళం



**చెన్నై,మార్చి19:** తమిళనాడులో కాలుమోపేందుకు బీజేపీ వడివడిగా అడుగులు వేస్తోంది. ఈసారి కనీసం ఓ నాలుగైదు సీట్లు గెల్చుకోవాలని చూస్తోంది. 400కుపైగా లోక్‌సభ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా పెట్టుకున్న కషాయ దళానికి దక్షిణాది రాష్ట్రాల్లో గెలుపు కచ్చితంగా అవసరమని భావిస్తోంది. ఒకే దెబ్బకు రెండు పిట్టలన్న చందంగా తమిళనాట అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల కోసం బీజేపీ అధినాయకత్వం సరికొత్త వ్యూహం రచిస్తున్నది. తమిళనాడులో పోటీకి గవర్నర్ తమిళ‌సై రాజీనామా చేసి మరోమారు రంగంలోకి దిగారు. గతంలో తమిళసై ఆ రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలుగా పనిచేశారు. ఎక్కడ ఎలా వ్యూహం పన్నాలో ఆమెకు బాగా తెలుసు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో.. 400 ప్లస్ సీట్లను ఎన్డీయే టార్గెట్‌గా పెట్టుకుంది. ఇందుకోసం దక్షిణ రాష్ట్రాల్లో గెలుపు కచ్చితంగా అవసరమని భావిస్తోంది. ఈ క్రమంలోనే లక్ష్యం దిశగా..సీట్ల కేటాయింపుల విషయంలోనూ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. తమిళనాడులో ఇప్పటికే దినకరన్, మాజీ సీఎం పన్నీర్ సెల్వంతో బీజేపీ పొత్తు పెట్టుకుంది. అయితే తాజాగా ఎన్డీయే కూటమిలో చేరిన పాట్టాలి మక్కల్ కట్చి (పీఎంకే) కు 10 సీట్లను కేటాయించి ఆసక్తికర చర్చకు దారి తీసింది. పీఎంకే నిర్ణయంతో తమిళనాడు ప్రధాన ప్రతిపక్ష పార్టీ అన్నాడీఎంకే (ఏఐఏడీఎంకే) లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై ప్రతికూల ప్రభావం పడనుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. రాష్ట్రంలో అత్యంత సీనియర్ రాజకీయ నాయకులలో ఒకరైన పీఎంకే వ్యవస్థాపకుడు ఎస్ రామదాస్ పొత్తు, సీట్లపై చర్చలు బీజేపీతో కాకుండా ఏఐఏడీఎంకేతో జరపాలని అనుకున్నారు. చర్చలు జరిపేందుకు ఏఐఏడీఎంకే ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి పళనిస్వామి వద్దకు ఓ దూతను పంపారు. అదే సమయంలో చెన్నైకి 120 కిలోమీటర్ల దూరంలోని తైలాపురంలో సమావేశమైన పీఎంకే అత్యున్నత స్థాయి కమిటీ బీజేపీతో పొత్తు పెట్టుకోవాలని నిర్ణయించింది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. అన్నాడీఎంకేని కాదని బీజేపీతో పొత్తు పెట్టుకోవాలనే నిర్ణయాన్ని పీఎంకే అధ్యక్షుడు అన్బుమణి రామదాస్ ప్రతిపాదించారు. ఆ పార్టీ ఏఐఏడీఎంకేతో తెగతెంపులు చేసుకుని బీజేపీతో పొత్తుతో లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించుకున్నారు. పొత్తుపై పీఎంకే ప్రధాన కార్యదర్శి వడివేల్ రావణన్ మాట్లాడుతూ.. 'బీజేపీతో పొత్తు పెట్టుకుని లోక్‌సభ ఎన్నికలను ఎదుర్కొంటామని పీఎంకే వ్యవస్థాపకుడు ఎస్ రామదాస్ అత్యున్నత స్థాయి కమిటీ సమావేశంలో ప్రకటించినట్లు తెలిపారు. బీజేపీ నేతృత్వంలోని కూటమిలో చేరాలనే నిర్ణయాన్ని రామదాస్, ఆయన కుమారుడు అన్బుమణి సంయుక్తంగా తీసుకున్నారని' చెప్పారు. పీఎంకేలో బీజేపీతో పొత్తు పెట్టుకోవడంపై ఎలాంటి భిన్నాభిప్రాయాలు లేవని పార్టీ నేతలు వెల్లడించారు. అధికారిక ఎన్నికల ఒప్పందంపై సంతకం చేసేందుకు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కె. అన్నామలై తైలాపురం వెళ్లనున్నారు. బీజేపీ కూటమిలో చేరాలని పీఎంకే తీసుకున్న నిర్ణయం, అధికార పార్టీ డీఎంకే, ప్రతిపక్ష పార్టీ ఏఐఏడీఎంకేలకు ధీటుగా బీజేపీ ఎదిగేందుకు.. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతం చేస్తున్నాయి. గతంలో బీజేపీ ఎన్డీయే కూటమిలో అన్నాడీఎంకే భాగస్వామిగా ఉండేది. అన్నామలై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అన్నాడీఎంకే నేతల అవినీతిపై ఆరోపణలు చేశారు. దాంతోపాటు దివంగత ముఖ్యమంత్రి జయలలితను విమర్శించడంతో ఇరు పార్టీల మధ్య విభేదాలు పెరిగాయి. ఈ క్రమంలోనే ఎన్డీయే కూటమి నుంచి వైదొలుగుతున్నట్లు అన్నాడీఎంకే ప్రకటించింది. ఈ క్రమంలో రాష్ట్రంలోని 15మంది మాజీ ఎమ్మెల్యేలు, ఒక ఎంపీని బీజేపీలో చేర్చుకుంది. తాజాగా, లోక్‌సభ ఎన్నికల్లో వన్నియార్ సామాజిక వర్గంలో దాదాపు 6 శాతం ఓటు బ్యాంకు ఉన్న పీఎంకేతో జతకట్టింది. ఉత్తర తమిళనాడులో ఓటు షేర్ పెంచుకోవాలని భావిస్తున్న బీజేపీకి పీఎంకేతో పొత్తు మరింత లబ్ది చేకూర్చుతుంది. దక్షిణ తమిళనాడు అంతటా ఆధిపత్య వర్గాలను ఆకర్షించడంలో అన్నాడీఎంకే నాయకులు ఓ పన్నీర్ సెల్వం, టీటీవీ దినకరన్‌ల మద్దతు కూడగట్టుకుంది. లోక్‌సభ ఎన్నికలే కాదు తమిళనాడులోని మొత్తం 234 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేసేలా మోదీ వరుస పర్యటనలు చేయడంతో పాటు, భారీగా నిధులు కేటాయించేందుకు కేంద్రం సిద్ధమైంది.

# కవితక్కా..తీహార్ జైలుకు స్వాగతం

**ఆ తరవాత వచ్చేది ఇక కేజ్రీవాలే**
**- జైలునుంచి సుఖేశ్ చంద్రశేఖర్ సంచలన లేఖ**

**న్యూఢిల్లీ,మార్చి19:** ఎమ్మెల్సీ కవిత అరెస్టుపై జైలు నుంచి సుఖేశ్ చంద్రశేఖర్ సంచలన లేఖ రాశారు. ఇప్పటి వరకూ కవితను చేస్తూ ఆయన ఎన్నో లేఖలు విడుదల చేశారు. కవితకు.. తనకు మధ్య జరిగిన ఛాటింగ్ వివరాలను సైతం సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఇన్నాళ్లుగా తప్పుడు కేసులు, తప్పుడు ఆరోపణలు, రాజకీయ కక్ష సాధింపు అంటూ చెప్పినవన్నీ అబద్ధాలని తేలింది. ఇన్నాళ్లకు నిజం బయటికొచ్చిందని.. చేసిన పనుల కర్మ ఫలం ఇప్పుడు వెంటాడుతోందని సుఖేష్ లేఖలో పేర్కొన్నారు. నిజం శక్తి ఏంటో తెలుసుకోవాలి. ఎదుర్కోవాల్సి ఉంటుంది. నన్ను ఎవరూ ఏమి చేయలేరని అనుకునేవారు. కానీ కొత్త భారతదేశంలో చట్టమే అన్నింటికన్నా శక్తివంతమైంది. నేను గతంలో మీడియాకు విడుదల చేసిన లేఖల్లో 2 అంశాలు పొందుపరిచాను. అందులో ఒకటి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి పాలవుతుంది.. రెండోది తిహార్ క్లబ్‌లో చేరేందుకు కవితకు కౌంట్ డౌన్ మొదలైంది. ఈ రెండూ ఇప్పుడు నిజమయ్యాయని అనిపిస్తోంది. కవిత అరెస్టుతో అవినీతి పండోరా బాక్స్ ఓపెన్ అయింది. కవితతో పాటు ఆమె అవినీతి సహాయకులు, అవినీతి రాజు అరవింద్ కేజ్రీవాల్ చేసిన అక్రమాలన్నీ బయటపడతాయన్నారు.

# అధికారం పోయేముందు హత్యా రాజకీయాలు

## ఎన్నికల సంఘం వెంటనే జోక్యం చేసుకోవాలి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు



**అమరావతి,మార్చి19:** రాష్ట్రంలో రాజకీయ హింస, శాంతి భద్రతలపై ఎలక్షన్ కమిషన్ తక్షణమే దృష్టి పెట్టాలని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కోరారు. మరో 50 రోజుల్లో కుర్చీ దిగి ఇంటికి పోయే ముందు కూడా జగన్ హింసా రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని చంద్రబాబు మండిపడ్డారు. గిద్దలూరులో టీడీపీ కార్యకర్త మూలయ్య, నంద్యాలలో ఇమామ్ హుస్సేన్ హత్యలను అధినేత ఖండించారు. గిద్దలూరు లో టీడీపీ కార్యకర్త మూలయ్య, నంద్యాలలో ఇమామ్ హుస్సేన్ హత్యలపై టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... ఎన్నికల వేళ వైసీపీ మరింత రాజకీయ హింసకు దిగుతోందని అన్నారు. ఓటమి భయంతో తీవ్ర నైరాశ్యంలో ఉన్న వైసీపీ మూకలు టీడీపీ కార్యకర్తలపై (ుఆఖ ఒఇబితిలతిబబిబ) దాడులు చేస్తున్నాయని ఆరోపించారు. 'ప్రజాగళం' సభకు వచ్చారన్న కారణంతో గిద్దలూరు నియోజకవర్గం, గడికోటకు చెందిన మూలయ్యను గొడ్డళ్లతో నరికి దారుణంగా చంపేశారన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం, చాగలమర్రిలో ఇమామ్ హుస్సేన్ అనే 21 ఏళ్ల యువకుడిపై కత్తులతో దాడి చేసి బలి తీసుకున్నారని అన్నారు. మాచర్లలో టీడీపీ కార్యకర్త సురేష్ కారును తగలబెట్టారని తెలిపారు. ఈ మూడు ఘటనలపై పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని టీడీపీ చీఫ్ డిమాండ్ చేశారు. వైసీపీ గూండాల హత్యా, ఫ్యాక్షన్ రాజకీయాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బాధిత కుటుంబాలకు టీడీపీ అండగా ఉంటుందన్నారు. ప్రకాశం జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి, నంద్యాల ఎస్పీ రఘువీర్ రెడ్డి, పల్నాడు ఎస్పీ రవిశంకర్ రెడ్డి వైసీపీకి అత్యంత అనుకూలమైనవారే అని చెప్పుకొచ్చారు. వైసీపీ నేతలతో సన్నిహిత సంబంధాలున్న ముగ్గురు ఎస్పీల అండ చూసుకునే వైసీపీ గూండాలు చెలరేగుతున్నారన్నారు. కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో ఎన్నికల కమిషన్ కూడా రాష్ట్రంలో శాంతి భద్రతలపై తక్షణం దృష్టి సారించాలని కోరారు. ఎన్నికల ముంగిట పెచ్చురిల్లుతున్న రాజకీయ హింస, శాంతి భద్రతల పరిస్థితిపై సమీక్షించి తగు చర్యలు తీసుకోవాలని చంద్రబాబు నాయుడు కోరారు.

# కెసిఆర్ సారథ్యంలోనే పనిచేస్తాం

## పార్టీ మారపు ప్రచారంపై మండిపడ్డ ఎర్రబెల్లి ఆకురాలే కాలమన్న మాజీ ఎమ్మెల్యే వినయ్



**వరంగల్,మార్చి19:** కేసీఆర్ సారథ్యంలో పార్టీ కోసం ఒక సైనికుడిగా పనిచేస్తానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. తాను పార్టీ మారుతున్నట్లు జరుగుతున్నట్లుగా దుష్ప్రచారం జరుగుతోం దని కొట్టిపారేశారు. తనకు పార్టీ మారే ఉద్దేశం లేదన్నారు. బీజేపీలోకి వెళ్తున్నట్లు కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని..బీఆర్ఎస్ కార్యకర్తలను తప్పుదోవ పట్టించేందుకు ఇలా ప్రయత్నిస్తు న్నారని చెప్పారు. క్యాడర్ అవన్నీ నమ్మవద్దని ఎర్రబెల్లి సూచించారు. ఆనాడు వైఎస్సార్ ఎన్నో ఇబ్బందులు పెట్టిన తాను పార్టీ మారలేదని చెప్పారు. ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్రావు ఫోన్ ట్యాపింగ్ కేసుపై ఎర్రబెల్లి స్పందించారు. అసలు ప్రణీత రావు ఎవరో కుడా తెలియదన్నారు. నా పేరు చెప్పాలని ప్రణీత రావు మీద అధికారులు ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. బిజినెస్, ల్యాండ్ దందాలు, తప్పుడు పనులు చేసే నాయకులు అధికార పార్టీలోకి పోతున్నారని ఎర్రబెల్లి విమర్శించారు. కాంగ్రెస్ వంద రోజుల పాలన ఫెయిల్ అయిందని ప్రజలు అనుకుంటున్నారని ఎర్రబెల్లి చెప్పారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటిలు అమలు చేయలేదని.. ఎన్నికల కోసమే డ్రామా చేశారని ఆరోపించారు. కనీసం కేసీఆర్ పెట్టిన పథకాలు కూడా అమలు చేయట్లేదని విమర్శించారు. మాయ మాటలు చెప్పడం, మోసాలు చేయడం సీఎం రేవంత్ రెడ్డికి అలవాటేనని ఎర్రబెల్లి.అన్నారు. మండే వేసవిలో కూడా చెరువులు నింపిన మహానుభావుడు కేసీఆర్ అని ఎర్రబెల్లి కొనియాడారు. నాయకులు పోయినంత మాత్రాన ఏమి కాదని.. కార్యకర్తలు ధైర్యంగా ఉండాలన్నారు.

కార్యకర్తలు మీద తప్పుడు కేసులు పెడితే తాము పోలీస్ స్టేషన్ లో కూర్చుంటామని భరోసా ఇచ్చారు. రాజకీయాల్లో గెలుపు, ఓటములు సహజమన్న ఎర్రబెల్లి... ఎన్టీఆర్ లాంటి నాయకునికి కూడా ఓటమి తప్పలేదని గుర్తుచేశారు. బీఆర్ఎస్ నుంచి ఇతర పార్టీలకు వెళ్లే నాయకులపై బీఆర్ఎస్ నేత దాస్యం వినయ్ భాస్కర్ విమర్శలు గుప్పించారు. కేసీఆర్ ఫోటోతో గెలిచిన నాయకులు ఇప్పుడు పార్టీ మారుతున్నారని విమర్శించారు. పార్టీ మారిన నాయకులతో క్యాడర్ పోవట్లేదని చెప్పారు. పచ్చని చెట్టుకు ఎండిపోయిన ఆకులు రాలిపోయినట్టు పోతున్నారని అన్నారు. మళ్ళీ చెట్టు చిగురిస్తుంది, కాయలు కాస్తాయని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎండి పోయిన పొలాలు, కాలిపోతున్న మోటార్లు కనిపిస్తున్నాయని వినయ్ ఆరోపించారు. ప్రజల పక్షాన పోరాడుతామని తెలిపారు. రాష్ట్రంలోని చోటా భాయ్, కేంద్రంలోని బడా భాయ్ కలిసి కేసీఆర్ మీద కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. తాను ఫుల్ టైం పొలిటీషియన్ అని తనకు ఎలాంటి వ్యాపారాలు లేవని చెప్పారు. పార్ట్ టైం పొలిటీషియన్ లు పార్టీ మారిన వచ్చే నష్టం ఏం లేదని దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు.

# వైసిపి మేనిఫెస్టో కసరత్తు

## గతం కన్నా భిన్నంగా రూపకల్పన

**అమరావతి,మార్చి19:** 2019 మేనిఫెస్టోను 99శాతం అమలు చేశామంటున్న వైసీపీ 2024 ఎన్నికల మేనిఫెస్టోను సిద్ధం చేస్తోంది. జగన్ చెప్పాడంటే చేస్తాడంతే నినాదంతో మేనిఫెస్టో రూపకల్పన చేస్తోంది. ఈసారి కూడా రైతులు, కార్మికులు, మహిళలు, యువత, విద్యార్థుల సంక్షేమానికే పెద్దపీట వేస్తారని వైసీపీ వర్గాలు తెలిపాయి. వైసీపీ మేనిఫెస్టో ప్రకటన కొద్దిగా వాయిదా పడింది. ఈనెల 20న మేనిఫెస్టో ప్రకటించాలని భావించినా ఎన్నికల షెడ్యూల్ విడుదలతో వైసీపీ వ్యూహం మార్చుకుంది. మేనిఫెస్టోపై కసరత్తు తుదిదశకు చేరుకుంది. వైసీపీ రీజినల్ కోఆర్డినేటర్లతో సమావేశమైన పార్టీ అధ్యక్షుడు జగన్ మేనిఫెస్టోతోపాటు ప్రచార రూట్‌మ్యాప్‌పై చర్చించారు. బూత్ కమిటీల ఎంపిక, పోల్ మేనేజ్‌మెంట్, ఎన్నికల వ్యూహాలపైనా ఫోకస్ చేశారు. వైసీపీ మేనిఫెస్టో రూపకల్పన ఇప్పటికే తుది దశకు చేరుకుందని సమాచారం. సిద్ధం సభల వేదికగా ప్రకటన ఉంటుందని ప్రచారం జరిగినా వాయిదాపడింది. త్వరలోనే పార్టీ కేంద్ర కార్యాలయం వేదికగా మేనిఫెస్టో ప్రకటన ఉంటుందని తెలుస్తోంది. గతంలో కంటే ప్రతి విషయం లోనూ అధిక లబ్ది కలిగించేలా మేనిఫెస్టో వుంటుందని వైసీపీ నేతలు చెబుతున్నారు. గత ఎన్నికల ముందు నవరత్నాల పేరుతో సంక్షేమ పథకాలపై ఫోకస్ చేసిన వైసీపీ ఈసారి మేనిఫెస్టోలో నవరత్నాలకు అప్‌గ్రేడెడ్ వెర్షన్‌గా ఉండొచ్చని తెలుస్తోంది. ఈసారి పేదలతో పాటు మధ్యతరగతి వర్గాలకు లబ్ది చేకూర్చే పథకాలతో మేనిఫెస్టో వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అలాగే.. మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన హామీలు కూడా ఉంటాయని సమాచారం. జగన్ చెప్పాడంటే చేస్తాడనే నమ్మకం జనాల్లో ఉండటంతో వైసీపీ మేనిఫెస్టోపై రాష్ట్ర ప్రజల్లో ఆసక్తి ఏర్పడిందని ఆ పార్టీ నేతలు అంటున్నారు.

# ఢిల్లీ మద్యం కేసులో వందకోట్లు

## ఇడి ప్రకటనపై ఆప్ తీవ్ర అభ్యంతరం

**న్యూఢిల్లీ,మార్చి19:** ఢిల్లీ మద్యం విధానంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విడుదల చేసిన పత్రికా ప్రకటనపై ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. లోక్‌సభ ఎన్నికల ముందు తమ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే ఇలాంటి ఆరోపణలు చేస్తోందని దుయ్యబట్టింది. ఈ దర్యాప్తు సంస్థ భాజపా పొలిటికల్ వింగ్‌లా పనిచేస్తోందని మండిపడింది.
2021–22 ఢిల్లీ మద్యం విధాన రూపకల్పన, అమలు ద్వారా ప్రయోజనాలు పొందడానికి భారాస ఎమ్మెల్సీ కవిత, అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోదియా తదితరులు కుట్ర పన్నారని ఈడీ తమ ప్రకటనలో వెల్లడించింది.

# ప్రవీణ్ రావు వ్యవహారంలో కూపీ లాగుతున్న పోలీసులు

**హైదరాబాద్,మార్చి19:** గత కొన్ని రోజులుగా తెలంగాణలో ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు ఫోన్ ట్యాపింగ్ కేసు సంచలనం సృష్టిస్తోంది. విచారణలో తవ్వే కొద్దీ విషయాలు బయటపడుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో కీలక నేతల ఫోన్లు ట్యాపింగ్ చేసిన ప్రణీత్ రావు.. ఇప్పటికే హర్డ్ డిస్కులను ఎత్తుకెళ్లిన సంగతి తెలిసిందే.. ట్యాపింగ్ డివైస్ మొత్తాన్ని ప్రణీత్ రావు ధ్వంసం చేసినట్లు విచారణలో అధికారులు గుర్తించారు. డివైస్ ని ధ్వంసం చేసి అందులో హార్డ్ డిస్క్ మొత్తాన్ని పగలగొట్టినట్లు నిర్ధారించారు. అడవిలో పడేసిన పలు డివైజ్ లను స్వాధీనం చేసుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు ప్రణీత్ రావు వెనకాల మీడియా సంస్థ యజమాని ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ఒక మీడియా సంస్థ యజమాని ఇచ్చిన నెంబర్లను ప్రణీత్ రావు ట్యాప్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఆ మీడియా సంస్థ యజమాని దగ్గర ఒక సర్వర్ పెట్టినట్లు అనుమానిస్తున్నారు. బిఆర్ఎస్ కీలక నేత ఆదేశాలతో వరంగల్, సిరిసిల్లలో సర్వర్లు ఏర్పాట్లు చేసినట్లు గుర్తించారు పోలీసులు.

# బిఆర్ఎస్‌కు మరో నేత రాజీనామా

**హైదరాబాద్,మార్చి19:** బీఆర్ఎస్ కు ఝలక్ ల మీద ఝలక్ లు తగులుతున్నాయి. నేతలు వరుసగా పార్టీని వీడుతున్నారు. కొందరు కాంగ్రెస్ లో చేరుతుండగా..మరికొందరు బీజేపీలో చేరుతున్నారు. ఇప్పటికే పలువురు కార్పొరేటర్లు, మున్సిపల్ ఛైర్మన్లు, ఐదుగురు సిట్టింగ్ ఎంపీలు బీఆర్ఎస్ ను వీడారు. ముఖ్యంగా పార్టీ బలంగా ఉన్న గ్రేటర్ హైదరాబాద్ లోనూ షాకిస్తున్నారు నేతలు. మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ దంపతులు, పలువురు కార్పొరేటర్లు, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, చేవెళ్ళ ఎంపీ రంజిత్ రెడ్డి కాంగ్రెస్ లో చేరిన సంగతి తెలిసిందే.. తాజాగా కార్వాన్ బీఆర్ఎస్ ఇన్ ఛార్జ్ ఠాగూర్ జీవన్ సింగ్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు అధినేత కేసీఆర్ కు లేఖ రాశారు. తనకు రెండు సార్లు కార్వాన్ నుంచి పోటీ చేసే అవకాశం ఇచ్చినందకు కేసీఆర్ కు ధన్యవాదాలు తెలిపారు.

# నడిరోడ్డుపై కుప్పకూలిన వ్యక్తి

## తీరా చూస్తే అప్పటికే మృతి

**హైదరాబాద్,మార్చి19:** చావు ఏ రూపంలో వస్తుందో తెలియటం లేదు. నిక్షేపంగా నడి రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న వ్యక్తి.. ఒక్కసారి కుప్పకూలిపోయాడు. తీరా చూస్తే అప్పటికే చనిపోయాడు. ముందూ వెనకా వెళుతున్న వారు షాకయ్యారు.. హైదరాబాద్ సిటీలోని రాజేంద్రనగర్ ఏరియాలో జరిగిన ఈ ఘటన అందర్నీ షాక్ కు గురి చేసింది. బెంగళూరుకు చెందిన కిషోర్ కిషన్ అనే వ్యక్తి.. ఓ ఫార్మా కంపెనీలో ఆఫీస్ మేనేజర్ గా పని చేస్తున్నాడు. మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో.. రాజేంద్రనగర్ ఏరియాలోని డైరీ ఫార్మ్ చౌరస్తాలో నడుచుకుంటూ వెళుతున్నాడు. రోడ్డుపై నడుస్తూ వెళుతున్న సమయంలో తీవ్ర గుండెపోటుతో.. రోడ్డుపై కుప్పకూలిపోయాడు. కిషోర్ కిషన్ స్పృహ తప్పి పడిపోయడేమో అని అతని లేపేందుకు స్థానికులు ప్రయత్నం చేశారు. ఎంతకీ కిషోర్ స్పృహ లోకి రాకపోవడంతో ఇదేమైనా గుండెపోటు కావచ్చు అని సీపీఆర్ అందించి బ్రతికించే ప్రయత్నం కూడా చేశారు. అప్పటికే స్థానికులు 108 సిబ్బందికి ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. కాసేపటికే అక్కడికి చేరుకున్న 108 సిబ్బంది కిషోర్ చనిపోయినట్లుగా నిర్ధారించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు కిషోర్ కిషన్ కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.

# చట్నీస్ హోటళ్లపై ఐటి దాడులు

**హైదరాబాద్,మార్చి19:** హైదరాబాద్‌లో ఐటీ దాడులు కలకలం రేపాయి. ప్రముఖ అల్పాహార ఫ్రాంఛైజీ చట్నీస్ హోటల్స్‌లో ఐటీ సోదాలు జరుగుతున్నాయి. హోటళ్లతో పాటు వాటి యజమాని ఇండ్లలోనూ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. సంస్థ యజమాని అట్లూరి పద్మ.. ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్ షర్మిలకు వియ్యంకురాలు కావడం గమనార్హం. ఇటీవలే షర్మిల కుమారుడు రాజారెడ్డితో అట్లూరి పద్మ కుమార్తెకు వివాహం జరిగిన విషయం తెలిసిందే. అదేవిధంగా హైదరాబాద్ కేంద్రంగా నడుస్తున్న మేఘనా ఫుడ్స్ ఈటరీస్‌లోనూ ఐటీ అధికారులు సోదాలు చేస్తున్నట్లు సమాచారం. నగరంతో పాటు బెంగళూరులోనూ ఈ ఫ్రాంచైజీలు ఉన్నాయి. అయితే ఈ దాడులకు సంబంధించి హోటళ్ల యజమానులతోపాటు ఐటీ అధికారులు ఎలాంటి ప్రకటనా చేయలేదు.

# తీర ప్రాంతాల్లో చేపల వేటపై నిషేధం

**కాకినాడ,మార్చి19:** తీర ప్రాంతాల్లో చేపల వేటపై నిషేధం విధిస్తూ.. ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. మత్స్య వనరుల పరిరక్షణలో భాగంగా తూర్పు తీరంలో ఏప్రిల్ 15 నుంచి జూన్ 15 వరకు చేపలవేట నిలిచిపోనుంది. ఈ మేరకు కేంద్ర మత్స్యశాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. చేప పిల్లలు ఎదిగే సమయం కావడంతో.. ప్రతి సంవత్సరం ఏప్రిల్ –జూన్ మధ్య 61 రోజుల పాటు చేపల వేటను నిషేధిస్తారు. సాధారణ బోట్లు మినహా ఫిషింగ్ బోట్లు, మోటరు బోట్లు నిషేధిత సమయాల్లో వేటకు వెళ్లకూడదని నోటిఫికేషన్‌లో వెల్లడించింది.

ఆంధ్రప్రదేశ్ తోపాటు తీరప్రాంతం విస్తరించి ఉన్న అన్ని రాష్ట్రాల్లో ఇది అమలు కానుంది. కేంద్ర ప్రభుత్వానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాల్సి ఉందని మత్స్యశాఖ జేడీ విజయకృష్ణ తెలిపారు.

# తెలంగాణ హైకోర్టుకు మరో ఇద్దరు జడ్జిలు

## కేంద్ర న్యాయ మంత్రిత్వశాఖ ఉత్తర్వులు జారీ



**న్యూఢిల్లీ,మార్చి19:** తెలంగాణ హైకోర్టుకు కొత్తగా ఇద్దరు న్యాయమూర్తుల నియామకం జరిగింది. మధ్యప్రదేశ్ హైకోర్టు జడ్జిగా ఉన్న జస్టిస్ సుజయ్ పాల్, కోల్‌కతా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మౌసమీ భట్టాచార్య తెలంగాణ ఉన్నత న్యాయస్థానానికి బదిలీ అయ్యారు. ఈ మేరకు కేంద్ర న్యాయ మంత్రిత్వశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కేరళ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అను శివరామన్‌ను కర్ణాటక హైకోర్టుకు బదిలీ చేశారు. సుప్రీంకోర్టు కొలీజియం గత నెలలో జస్టిస్ మౌసమీ భట్టాచార్య బదిలీకి సంబంధించి కేంద్రానికి సిఫారసు చేసింది. ఇక మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ సుజయ్ పాల్ తనను బదిలీ చేయాలని కొలీజియానికి విన్నవించారు. సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సుల ఆధారంగా వీరి బదిలీకి రాష్ట్రపతి ఆమోదముద్ర వేశారు. 1967లో పశ్చిమ బెంగాల్‌లో జన్మించిన జస్టిస్ మౌసమీ భట్టాచార్య 1997లో న్యాయవాదిగా ప్రాక్టీస్ మొదలు పెట్టారు. కోల్‌కతా, పట్నా, ఢిల్లీ, హైదరాబాద్ హైకోర్టుల్లో వాదనలు వినిపించారు. 2017 సెప్టెంబర్‌లో కోల్‌కతా హైకోర్టుకు అదనపు జడ్జిగా, 2019లో శాశ్వత జడ్జిగా నియమితులయ్యారు. జస్టిస్ సుజయ్ పాల్ 1990లో మధ్యప్రదేశ్ బార్ అసోసియేషన్‌లో పేరు నమోదు చేసుకున్నారు. 2011లో మధ్యప్రదేశ్ అదనపు జడ్జిగా, 2014లో శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

# మల్లారెడ్డి కాలేజీల్లో ఫీజుల దందా

## ఐటి దాడులు చేపట్టిన అధికారులు

**హైదరాబాద్,మార్చి19:** బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి కాలేజీల్లో మేనేజ్‌మెంట్ కోటా సీట్లను ఎక్కువ ఫీజుకు యాజమాన్యం అమ్ముకుంటోందనే ఆరోపణలు రావడంతో ఐటి అధికారులు మంగళవారం తనిఖీలు చేపట్టారు. మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్శిటీలో 40 మంది విద్యార్థులను డిటైన్ చేయడంతో సోమవారం అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

# ఫిట్‌నెస్ పరీక్షలో విఫలమయ్యాడు



ప్రస్తుతం అంతర్జాతీయ టీ 20 క్రికెట్ లో నంబర్ వన్ బ్యాటర్ అంటే ఠక్కున గుర్తుకు వచ్చే పేరు సూర్య కుమార్ యాదవ్. అతను క్రీజులో ఉంటే మైదానంలో ఫోర్లు, సిక్స్ ల వర్షమే. బంతులు వేయడానికి ఎలాంటి బౌలరైనా వణికిపోతారు. అలాంటి సూర్య ఐపీఎల్ లో ఆడితే ముంబై ఇండియన్స్ కు వెయ్యి ఏనుగుల బలం. అయితే ఇప్పుడది సాధ్యమయ్యేల కనిపించడం లేదు. అవునుమీడియా నివేదికల ప్రకారం, సూర్యకుమార్ యాదవ్ తన ఫిట్‌నెస్ పరీక్షలో విఫలమయ్యాడు. పర్యవసానంగాఅతను %ఖ్రూా% 2024 కొన్ని మ్యాచ్‌ల నుండి తప్పుకోవడం ఖాయం. గాయం తీవ్రంగా ఉంటే మాత్రం మొత్తం సీజన్‌లోనూ ఆడలేని అవకాశం కూడా ఉంది. ఈ కారణంగానే సూర్య తన సోషల్ మీడియాలో ఖాతాలో హార్ట్ బ్రేకింగ్ ఎమోజీని షేర్ చేశాడని తెలుస్తోంది. సూర్యకుమార్ యాదవ్ ఇటీవల స్పోర్ట్స్ హెర్నియాతో బాధపడ్డాడు, దాని కారణంగా అతను శస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఈ శస్త్రచికిత్స తర్వాత, అతను కోలుకునే దశలో ఉన్నాడు. అయితే ఇప్పుడు అతనికి ఐపీఎల్ 2024లోనే ఆడటం కష్టంగా మారింది. క్రిక్‌బజ్ నివేదికల ప్రకారం, సూర్యకుమార్ యాదవ్ మంగళవారం ఫిట్‌నెస్ పరీక్షలో విఫలమయ్యాడు. ఈ ఫిట్‌నెస్ టెస్టులో విఫలమవడంతో జాతీయ క్రికెట్ అకాడమీ అతడిని ఐపీఎల్‌లో ఆడేందుకు అనుమతించలేదు. ఇప్పుడు ఫిట్‌నెస్‌ను నిరూపించుకోవడానికి సూర్యకుమార్ యాదవ్‌కు చివరి అవకాశం ఇవ్వనున్నట్లు వచ్చాయి. సూర్యకుమార్ యాదవ్ తదుపరి ఫిట్‌నెస్ పరీక్ష మార్చి 21న జరగనుంది. అంటే, ముంబై ఇండియన్స్ ప్రారంభ మ్యాచ్‌లలో సూర్యకుమార్ యాదవ్ ఆడటం దాదాపు అసాధ్యం. ఎందుకంటే సూర్య తదుపరి టెస్టులో పాసైనా, ముంబై ఇండియన్స్ అతన్ని వెంటనే మ్యాచ్‌లో బరిలోకి దించదు. సూర్యకుమార్ యాదవ్ ప్రస్తుతం ప్రపంచ నంబర్ 1 టీ20 బ్యాటర్. అంతర్జాతీయ టీ20లో తన బ్యాట్‌తో 4 సెంచరీలు సాధించాడు. అతని సగటు 45 కంటే ఎక్కువ మరియు అతని స్ట్రైక్ రేట్ 170కి మించి ఉంది. %ఖ్రూా%లో కూడా ముంబై ఇండియన్స్ మిడిల్ ఆర్డర్‌కు వెన్నెముకగా ఉన్నాడు. ఒకవేళ సూర్యకుమార్ యాదవ్ %ఖ్రూా% 2024 నుండి తప్పుకుంటే మాత్రం ముంబై ఇండియన్స్ కు భారీ ఎదురు దెబ్బ తగిలిందనే చెప్పుకోవచ్చు. సూర్య స్థానంలో రీప్లేస్ మెంట్ గా ముంబై ఇండియన్స్ పంజాబ్‌కు చెందిన ఎడమచేతి వాటం బ్యాటర్ నెహాల్ వధేరా కేరళ బ్యాటర్ విష్ణు వినోద్ లను జట్టులోకి తీసుకుంది.

## డ్రెస్సింగ్ రూమ్‌లో
# అడ్డంగా దొరికిన పాక్ క్రికెటర్



ఆట కంటే ఇతరేతర విషయాల్లోనే ఎక్కువగా వార్తల్లో నిలుస్తున్నారు పాక్ క్రికెటర్లు. ముఖ్యంగా వారి ప్రవర్తన అక్కడి అభిమానులకు తీవ్ర ఆగ్రహం తెప్పిస్తోంది. తాజాగా అలాంటిదే మరొక సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మార్చి 18 (సోమవారం) కరాచీ వేదికగా పాకిస్థాన్ సూపర్ లీగ్ ఫైనల్ మ్యాచ్ జరిగింది. టైటిల్ కోసం ముల్తాన్ సుల్తాన్స్, ఇస్లామాబాద్ యునైటెడ్ జట్లు పోటీ పడ్డాయి. ఈ మ్యాచ్‌లో ఇస్లామాబాద్ యునైటెడ్ బౌలర్ ఇమాద్ వసీమ్ 5 వికెట్లు పడగొట్టి ముల్తాన్ సుల్తాన్ జట్టు బ్యాటర్లకు చెమటలు పట్టించాడు. ఇక్కడి వరకు బాగానే ఉంది కానీ. ఆ తర్వాతే వసీమ్ ప్రవర్తించిన తీరు అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. ఎందుకంటే అతను మ్యాచ్ మధ్యలో స్మోకింగ్ చేశాడు. అది కూడా తోటి క్రికెటర్లు ఉండే డ్రెస్సింగ్ రూమ్ లో. దీనికి సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. క్రికెటర్లు స్మోకింగ్ చేయడం కొత్తేమీ కాదు కానీ పీఎస్‌ఎల్ ఫైనల్ మ్యాచ్ ఆడుతుండగా డ్రెస్సింగ్ రూమ్‌లో స్మోకింగ్ చేయడం అందరినీ షాక్ కు గురిచేసింది. డ్రెస్సింగ్ రూమ్‌లో ఇమాద్ వసీమ్ నోటి నుంచి పొగ ఊదుతున్నట్లు వీడియోలో స్పష్టంగా కనిపిస్తోంది. అయితే ఇమాద్ సిగరెట్లతో డ్రెస్సింగ్ రూమ్‌కి ఎలా చేరుకున్నాడనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. డ్రెస్సింగ్ రూమ్‌లో ధూమపానం అనుమతిస్తున్నారా? అని మరొక అభిమాని అడిగాడు. ఆట కంటే ఏదీ ఎక్కువ కాదని ఈ విషయంలో %ూూా, ్రాజదీ% కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. తన ప్రవర్తనతో నెగెటివిటీ మూట గట్టుకున్న ఇమాద్ మైదానంలో మాత్రం రెచ్చిపోయాడు. తన ఆల్ రౌండ్ ప్రదర్శనతో ఫైనల్ లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచాడు. మొదట 5 వికెట్లు తీసిన ఇమాద్.. ఆ తర్వాత బ్యాటింగ్ లోనూ రాణించి 17 బంతుల్లో 19 పరుగులు చేసి తమ జట్టును ఛాంపియన్ గా నిలిపాడు. మరి ఇమాద్ స్మోకింగ్ వ్యవహారంపై పీసీబీ ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చూడాలి.

# నువ్వానేనా అంటోన్న దిగ్గజాలు



పార్టీ అప్పుడే మొదలైంది. మ్యాచ్ జరిగే రోజుకు ముందే సందడి మొదలైంది. రోహిత్ శర్మ వర్సెస్ విరాట్ కోహ్లీ పోటీ ఎలా ఉంటుందో చూసేందుకు ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. బెంగళూరు, ముంబై ఇండియన్స్ మధ్య మ్యాచ్ జరగడం గురించే కాదు.. ఐపీఎల్ 2024లో రోహిత్ శర్మ %జం% విరాట్ కోహ్లీ మధ్య మ్యాచ్ కొనసాగుతుందన్నమాట. అందుకే ఐపీఎల్ 2024 పోరు ఒకవైపు, రోహిత్-విరాట్ మధ్య కనిపించే వివాదం మరోవైపు అని చెబుతున్నాం. బెంగళూరు, ముంబై ఇండియన్స్ ఒకదానితో ఒకటి తలపడకుండా, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల మధ్య పోరు ఎలా సాధ్యం? అనే ప్రశ్నలు మీకొస్తున్నాయా.. అసలు మ్యాటర్‌కి వచ్చేస్తున్నాం.. మొత్తం టోర్నీలో వీరి మధ్య కనిపించే పరుగుల రేసు కారణంగా ఇది సాధ్యమవుతుంది. ఐపీఎల్‌లో ఓవరాల్ స్కోర్‌లో రోహిత్ శర్మ కంటే విరాట్ కోహ్లీ చాలా ముందున్నాడు. ఇక్కడ వీరిద్దరి మధ్య 1000 పరుగుల గ్యాప్ ఉంది. కాబట్టి, ఈ విషయంలో ఎలాంటి పోటీలేదు. అయితే ఐపీఎల్‌లో ఓపెనర్‌గా సాధించిన పరుగుల పరంగా వీరి మధ్య పోటీ ఉండవచ్చు. ఐపీఎల్ 2018 నుంచి ఇప్పటి వరకు ఉన్న గ్రాఫ్‌ను పరిశీలిస్తే, రోహిత్ శర్మ, ముంబై ఇండియన్స్ కోసం ఓపెనింగ్ చేస్తున్నప్పుడు, 71 ఇన్నింగ్స్‌లలో 1744 పరుగులు చేశాడు. ఈ కాలంలో అతని స్ట్రైక్ రేట్ 127.1, సగటు 24.91లుగా నిలిచింది. ఇది కాకుండా, రోహిత్ 75 సిక్సర్లు కొట్టి 8 ఫిఫ్టీ ప్లస్ స్కోర్లు నమోదు చేశాడు. ఐపీఎల్ 2018 నుంచి బెంగళూరు కోసం ఓపెనింగ్ చేస్తున్నప్పుడు విరాట్ కోహ్లీ 55 ఇన్నింగ్స్‌లు ఆడాడు. అందులో అతను 1861 పరుగులు చేశాడు. విరాట్ స్ట్రైక్ రేట్ 131.9గా ఉంది. కాగా సగటు 37.22 మాత్రమే. ఈ సమయంలో విరాట్ 50 సిక్సర్లు కొట్టాడు. అయితే అతని బ్యాట్ నుంచి 14 అర్ధ సెంచరీలు, 3 సెంచరీలు వచ్చాయి. ఐపీఎల్‌లో ఓపెనింగ్ రేసు విరాట్ కోహ్లీ పేరు మీదనే ఉందనేది స్పష్టం. పరుగులు, భారీ స్కోర్ల పరంగానే కాకుండా స్ట్రైక్ రేట్, యావరేజ్ పరంగానూ విరాట్ కాస్త ముందున్నాడు. ఐపీఎల్ 2024లో రోహిత్‌కి కెప్టెన్సీ బాధ్యత ఉండదు. అందువల్ల, ఓపెనర్‌గా ఆడుతున్నప్పుడు, అతను తన స్ట్రైక్ రేట్, సగటు, పరుగుల గణాంకాలను మెరుగుపరుచుకోవాలనుకుంటున్నాడు. దీని కోసం, అతను ప్రాక్టీస్ కూడా ప్రారంభించాడు. ప్రాక్టీస్‌లో తనకు ఇష్టమైన షాట్లను ఆడుతూ కనిపించాడు. విరాట్ కూడా ప్రాక్టీస్ మొదలుపెట్టాడు. మరికొందరు క్రికెట్ పండితులు చెప్పినట్లుగా, విరాట్ విరామం నుంచి తిరిగి వచ్చినప్పుడల్లా భారీ స్కోర్లు నమోదు చేస్తుంటాడు. ఇటువంటి పరిస్థితిలో %ఖ్రూా% 2024లో కనిపించబోయే రోహిత్, విరాట్ మధ్య ఈ యుద్ధంలో ప్రేక్షకులకు చాలా వినోదం, థ్రిల్ ఉండబోతోందన్నమాట.

## అథ్లెట్లకు అందుబాటులో 3 లక్షల కండోమ్స్

పారిస్ ఒలింపిక్స్ సమయం దగ్గర పడుతోంది. జూలై నెలలో ఒలింపిక్స్ ప్రారంభం కానుంది. ఇదిలా ఉంటే.. 2024 పారిస్ గేమ్స్ కోసం తాము 'ఇంటిమసీ బ్యాన్'(సాన్నిహిత్యంగా మెలగడం) ఎత్తేసింది. శనివారం ఒలింపిక్ విలేజ్ డైరెక్టర్ లారెంట్ మిచాడ్ మాట్లాడుతూ.. 2024 గేమ్స్ కోసం బ్యాన్‌ని ఎత్తేస్తున్నట్లు తెలిపారు. 14,250 మంది అథ్లెట్లకు 3 లక్షల కండోమ్స్ అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. మహమ్మారి కారణంగా 2020 టోక్యో ఒలింపిక్స్ సమయంలో క్రీడాకారులు మధ్య శారీరక సంబంధాన్ని నిషేధించింది. సెక్స్‌తో సహా అథ్లెట్లు ఒకరితో ఒకరు శారీరక సంబంధాన్ని పరిమితం చేశారు. కరోనా వ్యాప్తిని అడ్డుకునేందుకు ఈ బ్యాన్ తీసుకువచ్చారు. పారిస్ ఒలింపిక్స్‌లో క్రీడాకారులున సౌకర్యవంతంగా ఉండేలా చూసుకుంటున్నామని మిచాడ్ స్కై న్యూస్‌తో చెప్పారు.

## కట్ షాట్స్ సేమ్ టూ సేమ్ రాహుల్ ద్రవిడ్ ఆడినట్లే..



క్రికెట్ లో రాహుల్ ద్రవిడ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఒకప్పటి మాజీ కెప్టెన్, ప్రస్తుత టీమిండియా ప్రధాన కోచ్. ఈయన క్రికెట్ ఆడే సమయంలో టీమిండియా వాల్ అని పిలిచేవారు. ఇకపోతే.. ద్రవిడ్ తన కోచింగ్ లో టీమిండియాను పటిష్టంగా చేశాడు. మొత్తానికి అటు క్రికెట్ లోనూ, ఇటు కోచింగ్ లోనూ బాగా రాణిస్తున్నాడు. మరోవైపు.. రాహుల్ ద్రవిడ్ కొడుకు కూడా ఓ క్రికెటర్ అన్న విషయం అందరికీ తెలియదు. అంతేకాకుండా.. అతను ఆడే కట్ షాట్స్ సేమ్ టూ సేమ్ రాహుల్ ద్రవిడ్ ఆడినట్లే ఉంది. అందుకు సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. అతను ఆడే షాట్లను చూస్తే ద్రవిడ్ ఆడినట్లే ఉంది. రాహుల్ ద్రవిడ్ కట్ షాట్లకు ప్రసిద్ధి అని అందరికీ తెలిసిందే. ద్రవిడ్ కొడుకు సమిత్ పటేల్ కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ తరపున ఆడుతున్నాడు. లాంక్షైర్ కౌంటీ క్రికెట్ క్లబ్ జట్టు మధ్య మ్యాచ్ జరుగుతున్న క్రమంలో.. సమిత్ పటేల్ 45 బంతుల్లో 25 పరుగులు చేశాడు. తన ఇన్నింగ్స్‌లో రెండు ఫోర్లు ఉన్నాయి. అందులో అతను ఆడిన విధానం.. ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.

రాహుల్ ద్రవిడ్ తన కొడుకు సమిత్‌కి కోచింగ్ ఇవ్వడు. ఈ విషయాన్ని ద్రవిడ్ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. 'నా కొడుకు సమిత్‌కి నేను కోచింగ్ ఇవ్వను. నా అభిప్రాయం ప్రకారం, తల్లిదండ్రులు మరియు కోచ్ పాత్రలను ఒకేసారి పోషించడం చాలా కష్టం. కానీ.. నేను అతని తండ్రి అయినందుకు సంతోషంగా ఉన్నాను, కానీ తండ్రిగా నేను ఏమి చేస్తున్నానో నాకు తెలియదు'. అని ద్రవిడ్ తెలిపారు భారత క్రికెట్‌లో బ్యాట్స్‌మెన్‌గా రాహుల్ ద్రవిడ్ తనదైన ముద్ర వేశారు. అయితే అతని కొడుకు సమిత్ ఆల్ రౌండర్. మిడిలార్డర్‌లో బ్యాటింగ్‌తో పాటు ఫాస్ట్ బౌలర్ కూడా. సమిత్ మాత్రమే కాదు.. సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ కూడా భారత క్రికెట్‌లో అడుగుపెట్టి తనదైన ముద్ర వేస్తున్నాడు. గతేడాది అర్జున్ టెండూల్కర్ ముంబై తరఫున ఐపీఎల్‌లో అరంగేట్రం చేశాడు. ఈ సీజన్‌లో కూడా అర్జున్ ముంబై తరపున ఆడుతున్నాడు.

## రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కొత్త జెర్సీ లీక్??

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అభిమానులకు ఇదొక శుభవార్త. ఆర్సీబీ కొత్త జెర్సీ లీక్ అయింది. ఈ జెర్సీని ఆర్సీబీ రివీల్ చేయాల్సి ఉండగా.. జెర్సీ లీక్ అయిపోయింది. ఆర్సీబీ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సిరాజ్, భారత దిగ్గజ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ కొత్త జెర్సీలో కనిపిస్తున్నారు. కోహ్లీ తన జట్టుతో కలిసి ప్రాక్టీస్ చేస్తున్నాడు. మరోవైపు కోహ్లీ, సిరాజ్‌లు కొత్త జెర్సీ ధరించిన ఫొటో వైరల్ అవుతోంది. ఐపీఎల్ 2024 తొలి మ్యాచ్ చెన్నై-బెంగళూరు మధ్య మార్చి 22న జరగనుంది. ఈ మ్యాచ్‌పై అభిమానుల్లో ఉత్కంఠ నెలకొంది. ఇదిలా ఉంటే.. ట్రోఫీని కూడా ఆర్సీబీ గెలుచుకుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఆర్సీబీపై అభిమానుల్లో అంచనాలు భారీగా పెరిగాయి. ఇంతలో.. ఆర్సీబీ కొత్త జెర్సీ గురించి చర్చ ప్రారంభమైంది. విరాట్ కోహ్లి, సిరాజ్ ధరించిన జెర్సీలో సగం నీలిరంగు, సగం ఎరుపు రంగులో ఉండడం గమనించవచ్చు. ఇందులో బెంగుళూరు లోగో, ప్రకటనల కోసం అనేక కంపెనీల పేర్లు కూడా ఉన్నాయి. ఆర్‌సీబి జట్టు ఈ జెర్సీ ధరించి ఆడుతుందని ప్రచారం జరుగుతోంది. అయితే దీనికి సంబంధించి అధికారిక సమాచారం ఇంకా రాలేదు. ఐపీఎల్ 2024 ప్రారంభ మ్యాచ్ మార్చి 22న బెంగళూరులోని చిన్నస్వామి క్రికెట్ స్టేడియంలో జరగనుంది.

ఈ మ్యాచ్ రాత్రి 8 గంటలకు ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌కు బెంగళూరు నుంచి భారీ సంఖ్యలో ప్రేక్షకులు రానున్నారు. ఒకవైపు డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ కాగా, మరో వైపు తొలి ఐపీఎల్ ట్రోఫీని గెలుచుకోవాలని కలలు కంటున్న జట్టు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు. ఈ మ్యాచ్ చాలా ఉత్కంఠగా సాగనుంది. బెంగళూరు వెటరన్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ కూడా 2 నెలల తర్వాత తిరిగి వచ్చాడు. దీంతో తొలి మ్యాచ్‌పై అభిమానుల మదిలో ఉత్కంఠ మరింత పెరిగింది. తొలి మ్యాచ్‌లోనే తమ అభిమాన ఆటగాడు విరాట్ కోహ్లిని చూసే అవకాశం అభిమానులకు లభిస్తుంది. ఆర్‌సీబీ పురుషుల జట్టు తొలిసారి ఐపీఎల్ టైటిల్‌ను గెలుస్తుందని బెంగళూరులోని కోట్లాది మంది అభిమానులు ఆశిస్తున్నారు. ఈ సీజన్‌లో మహిళల ప్రీమియర్ లీగ్‌లో బెంగళూరు ఫైనల్లో ఢిల్లీని ఓడించి బెంగళూరు ట్రోఫీని కైవసం చేసుకుంది. ఈ విజయంతో మహిళల జట్టు.. ఆర్సీబీ అభిమానుల 16 ఏళ్ల కలను నిజం చేసింది. ఈ క్రమంలో విరాట్ కోహ్లీ సేన తొలి ఐపీఎల్ ట్రోఫీని కైవసం చేసుకోవాలని ఉవిళ్లూరుతుంది.

## ఆఫ్ఘాన్‌తో టీ20 సిరీస్ క్యాన్సిల్ చేసుకున్న ఆసీస్

న్యూజిలాండ్ తో టెస్ట్ సిరీస్ గెలిచి ఆస్ట్రేలియా జట్టు మంచి ఊపు మీదుంది. ఆ తర్వాత.. ఆఫ్ఘనిస్తాన్ తో టీ20 సిరీస్ ఆడాల్సి ఉంది. కాగా.. మూడు మ్యాచ్ ల టీ20 సిరీస్.. ఆగష్ట్ లో షెడ్యూల్ అయింది. అయితే.. ఆ సిరీస్ ను వాయిదా వేస్తున్నట్లు ఆస్ట్రేలియా క్రికెట్ ప్రకటించింది. అయితే ఆఫ్ఘానిస్తాన్ లో తాలిబన్ల రాజ్యం రాగానే మహిళల క్రికెట్ జట్టుపై అక్కడి ప్రభుత్వం బ్యాన్ వేస్తూ నిర్ణయం తీసుకుంది. ఇస్లాం మత సంప్రదాయం ప్రకారం.. మహిళల శరీర అవయాలు బట్టలు వేసుకోవడం, మగాళ్ల ముందు ఆటల ఆడటం లాంటివి అక్కడ నిషేధిస్తూ తాలిబన్ ప్రభుత్వం ఉమెన్స్ క్రికెట్ జట్టును రద్దు చేసింది. దీంతో రెండేళ్ల క్రితం ఆఫ్ఘాన్ తో జరగాల్సిన వన్డే, టెస్ట్ సిరీస్ ను కూడా క్రికెట్ ఆస్ట్రేలియా రద్దు చేసింది. తాజాగా టీ20 సిరీస్ ను క్యాన్సిల్ చేసింది. ఇదిలా ఉంటే.. ఆఫ్ఘానిస్తాన్ లో మహిళలు, అమ్మాయిలు స్వేచ్ఛగా క్రీడల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని.. అందుకోసం ఆఫ్ఘాన్ క్రికెట్ బోర్డుతో చర్చలు సాగిస్తామని తెలిపింది ఆస్ట్రేలియా క్రికెట్. ఆఫ్ఘాన్ లో ఆడవాళ్ల పరిస్థితి మరీ దారుణంగా ఉంది.. ఈ కారణంవల్ల ఆఫ్ఘాన్ తో ద్వైపాక్షిక సిరీస్ విషయంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. క్రికెట్ ఆస్ట్రేలియా మహిళలకు, అమ్మాయిలకు మంచి స్ఫూర్తినిస్తుంది. క్రికెట్ లో రాణించేందుకు తమ వంత సహాయం చేస్తుంది.



# ప్రభుత్వ సంస్థల వద్ద హోర్డింగ్‌లు నిషేధం

### ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా

**అమరావతి,మార్చి19:** ఏపీ సార్వత్రిక ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రాంగణాల్లో, వాణిజ్య స్థలాల్లో ఎలాంటి రాజకీయ ప్రకటనలు, హోర్డింగ్‌లు, పోస్టర్లు అనుమతించవద్దని ఆదేశించారు. ఎన్నికల అధికారులతో ముఖేష్ కుమార్ మీనా మంగళవారం నాడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైవేలు, మెయిన్ రోడ్ పక్కన ఉన్న హోర్డింగ్‌లు సమాన ప్రాతిపదికన అన్ని రాజకీయ పార్టీలకు కేటాయించాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉండటంతో నూతన అనుమతులు ఇవ్వొద్దని ఆదేశించారు. బోర్డర్ చెక్ పోస్టుల్లో వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షణ చేస్తామని సీఈఓ మీనా తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. సీ విజిల్ యాప్ ద్వారా అందే ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని అధికారులను సీఈఓ ముఖేష్ కుమార మీనా ఆదేశించారు.

# సిఎం ఫోటోలు..కటౌట్లు తొలగించాల్సిందే

### నిమ్మగడ్డ రమేష్ కుమార్

**అంబేద్కర్ కోనసీమ,మార్చి19:** ఏపీలో ఎన్నికల నిబంధనలు అమలు కావడం లేదని మాజీ ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలమూరు మండలం జొన్నాడలో జాతీయ రహదారుని ఆనుకుని ఉన్న ప్రాంతంలో ముఖ్యమంత్రి జగన్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డిల భారీ కటౌట్ తొలగించకపోవటంపై ఆయన మండిపడ్డారు. మంగళవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ... జొన్నాడలో చెక్ పోస్ట్‌కి సమీపంలో ఉన్న వైసీపీ భారీ కటౌట్‌ను అధికారులు ఎందుకు తొలగించలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తున్న సంఘటనలను పౌర సంఘాలు ప్రజాస్వామ్య వాదులు తీవ్రంగా నిరసిస్తున్నారని.. ఇది సిగ్గుపడాల్సిన విషయమని చెప్పారు. రేషన్ వాహనాలపై ముఖ్యమంత్రి ఫోటోలు ఎక్కడ కూడా తొలగించట్లేదని ఫిర్యాదులు రాష్ట్రవ్యాప్తంగా వస్తున్నాయని చెప్పారు. ధ్రువీకరణ పత్రాల మీద ముఖ్యమంత్రి పేరు కొనసాగడం శోచనీయమన్నారు. పిల్లల స్కూల్ బ్యాగ్ మీద ముఖ్యమంత్రి ఫోటోలు ఉన్నాయని అన్నారు. పంట పొలాల్లో వేసే రాళ్లమీద కూడా ముఖ్యమంత్రి ఫోటోలు ఉన్నాయని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా రాష్ట్రంలో ఎన్నికల నియామావళి ఉల్లంఘన జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ఎన్నికల అధికారి, జిల్లా అధికారులు స్వతంత్రంగా ధైర్యంగా ఎన్నికల నియమావళి అమలుచేయాలని చెప్పారు. ఇప్పటికైనా ఎన్నికల నియమావళిని అమలు చేయకపోతే అధికారులు చరిత్రహీనులుగా మిగిలిపోతారని రమేష్ కుమార్ అన్నారు.

# గోడకూలి బాలుడు మృతి

**జగిత్యాల,మార్చి19:** జగిత్యాల జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. గోడకూలి నాలుగేళ్ల బాలుడు మృతి చెందాడు. అ విషాదకర సంఘటన మేడిపల్లిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..మేడిపల్లిలోని పౌల్ట్రీ ఫాం నిర్మాణ పనులు జరుగుతుండగా కాంక్రిట్ మిక్సర్ వాహనం ఢీకొనడంతో గోడ కూలిపోయింది. అయితే గోడకు అవతలి వైపు ఆడుకుంటున్న బాలుడిపై పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. బాలుడి మృతితో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# చెత్తకుప్పలో జర్నలిస్ట్ హౌసింగ్ ఫైల్

### అధికారుల తీరుపై మండిపడ్డ కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం,మార్చి19:** కలెక్టరేట్ లో భద్రంగా ఉండాల్సిన జర్నలిస్ట్ ల హౌస్ సైట్స్ ఫైల్ చెత్త కుప్పలో దొరకడంపై టిడిపి నేత కొల్లు రవీంద్ర స్పందించారు. ఈ ఘటనపై మంగళవారం కలెక్టరేట్ లో సమాచార శాఖ డీడీని కలిసి ఆయన వివరణ కోరారు. మచిలీపట్నంలో చోటుచేసుకున్న ఈ ఘటనపై సమగ్ర విచారణ జరపాలి అని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై రవీంద్ర మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన బాధ్యాతారాహిత్యంగా వ్యవహరిస్తే ఇబ్బందులు ఎదుర్కొవల్సి వస్తుందని డీడీని హెచ్చరించారు. అయితే ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించారని డీడీ తెలిపారని రవీంద్ర అన్నారు. డీడీ పని తీరుపై కొల్లు రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రధాని సభకే రోణ లేకుంటే ఎలా

### విచారణ జరపాలన్న దేవినేని

**విజయవాడ,మార్చి19:** ప్రజాగళం సభ భద్రతా వైఫల్యంపై విచారణ చేపట్టాలని టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం మీడియా సమావేశంలో ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ.. 'ప్రధానమంత్రి సభలో క్రౌడ్ మేనేజ్ మెంట్ బాధ్యత ఎవరిదన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ హాజరైన చిలకలూరి పేట బొప్పాడి ప్రజాగళం సభ భద్రతలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు ఉన్నాతాధికారులపై చీఫ్ ఎలక్షన్ కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలి. ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో అభివృద్ధి ఆగిపోయిందని,అవినీతి, దోపిడీలో అధికార వైసీపీ నేతలు పోటీ పడ్డారని సభ ద్వారా ప్రధాని స్పష్టం చేశారు. అనేక పథకాలకు కేంద్రం నిధులిస్తున్నా ఏపీ ప్రభుత్వం సొంత స్టిక్కర్లు వేసుకుంటూ అంతా తామే ఇస్తున్నట్టు ప్రచారం చేసుకుంటోందని ప్రధాని చెప్పింది నూటికి నూరుపాళ్లు నిజం. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలు సభను బ్రహ్మాండంగా విజయవంతం చేశారు.' అని ఆయన అన్నారు.

# మోడీవన్నీ చిల్లర రాజకీయాలు

**హైదరాబాద్,మార్చి19:** ప్రధాని దేశ నాయకుడిగా కాకుండా గల్లీ నేతగా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ నేత గొంగిడి సునీత అన్నారు. ఎలాంటి సాక్షాధారాలు లేకుండా ఎమమెల్సీ కవితపై నింద వేయడం సరికాదని సూచించారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం గొంగిడి సునీత మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీపై విరుచుకుపడ్డారు.

# 27నుంచి జగన్ బస్సు యాత్ర

### మేమంతా సిద్ధం పేరుతో యాత్ర
### ఇడుపులపాయ నుంచి ప్రారంభం
### మేనిఫెస్టోలో అమలు చేసిన వాటినే చెబుతాం
### ఐదేళ్లలో 20 ఏళ్ల అభివృద్ధిని చేసి చూపించాం
### మా బ్రాండ్ కేవలం జగన్ మాత్రమే
### ఎవరెన్ని కూటములు కట్టినా బెదిరేది లేదు
### వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి



**అమరావతి,మార్చి19:** ఈ నెల 27న ఇడుపులపాయ నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బస్సు యాత్ర ప్రారంభం కానుందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి వెల్లడించారు. రూట్ మ్యాప్‌ను వైఎస్సార్‌సీపీ నేతలు మీడియా సమావేశంలో వివరించారు. సిద్ధం సభలు జరిగిన ప్రాంతాలు కాకుండా, మిగిలిన ప్రాంతాల్లో బస్సు యాత్ర జరుగుతుందన్నారు. సిద్ధం సభలో లక్షలాది మంది పాల్గొన్నారన్నారు. మేనిఫెస్టోలో 99 శాతం అమలు చేశామని, అదే విషయాన్ని ప్రజలకు చెప్పి ఓటు అడుగుతామని సజ్జల పేర్కొన్నారు. నాలుగు సిద్ధం సభలతో క్యాడర్‌ను ఎన్నికలకు సమాయత్తం చేశాం. ఈ ఐదేళ్లలో 20 ఏళ్ల అభివృద్ధిని చేసి చూపించాం. సిద్ధం సభలు జాతీయ స్థాయిలో పేరు పొందాయి. దీనికి కొనసాగింపుగా 'మేమంతా సిద్ధం' పేరుతో జగన్ బస్సు యాత్ర చేస్తారు. ఇడుపులపాయ నుండి ఈ బస్సుయాత్ర మొదలు పెడతారు. రాష్ట్రమంతటా ఉన్న కోట్లాది మంది వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను కలుస్తారు. సిద్ధం సభలు జరిగిన జిల్లాలు మినహా మిగిలిన జిల్లాలో బస్సుయాత్ర సాగుతుంది. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వరకు యాత్ర జరుగుతుంది. తరువాత మిగిలిన నియోజక వర్గాలలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు' అని సజ్జల పేర్కొన్నారు. సీఎంగా ప్రజల సంక్షేమం కోసం వైఎస్ జగన్ కష్టపడ్డారు. ప్రొద్దుటూరులో తొలి మేమంతా సిద్ధం సభ జరుగుతుంది. సీఎం జగన్ సభలకు ఊర్లకు ఊర్లే కదిలి వస్తాయి. అందరూ ఆశ్చర్యపడేలా సభలు ఉంటాయి. ఉదయం కొన్ని వర్గాలతో ఇంటరాక్షన్స్ ఉంటుంది. వారినుండి సలహాలు సూచనలు తీసుకుంటారు. పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో కనీసం రెండు అసెంబ్లీ నియోజకవర్గాలో యాత్ర ఉండేలా చూస్తున్నాం. తొలిరోజు ప్రొద్దుటూరులో సభ ఉంటుంది. రెండవ రోజు నంద్యాల, లేదా ఆళ్లగడ్డలో ఇంటరాక్షన్. నంద్యాలలో బహిరంగ సభ. 29న ఎమ్మిగనూరులో సభ ఉంటుందని సజ్జల వెల్లడించారు. సిద్ధం ప్రతిధ్వనికి కొనసాగింపుగా సీఎం జగన్ బస్సు యాత్ర ఉంటుందని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తరుణంలో ఇప్పటికే వైఎస్సార్సీపీ 4 సిద్ధం సభలు లక్షలాది మంది కార్యకర్తలతో నిర్వహించింది. రాష్ట్రంలో నాలుగు చోట్ల ఉత్తరాంధ్ర నుంచి అనంతపురం వరకూ నిర్వహించాం. ఈ నాలుగు సభలు జరిగిన తీరు, అక్కడికి వచ్చిన లక్షలాది మంది వైఎస్సార్సీపీ కార్యకర్తలు..మా అధినాయకుడు సీఎం జగన్‌కి నీరాజనాలు పట్టారు. చెప్పిన మాట మీద నిలబడి, విశ్వసనీయతకు మారుపేరుగా ఐదేళ్ల పాలనలో ప్రజలకు 20 ఏళ్ల పాటు జరగనంత అభివృద్ధి, సంక్షేమాన్ని అందించారు. మేనిఫెస్టోలో 99 శాతం అమలు చేసి మేనిఫెస్టోలకే కొత్త అర్ధం ఇచ్చి.. ఇలా ఉండాలి ఒక రాజకీయ పార్టీ, ఒక నాయకుడు అనే మార్గదర్శకత్వం ఇచ్చారు. ఇప్పుడు ఎన్నికల షెడ్యూల్ వచ్చిన నేపథ్యంలో నెక్ట్స్ స్టెప్‌గా బస్సు యాత్ర చేపడుతున్నారు. ఇడుపులపాయ నుంచి ఉత్తరాంధ్ర వరకూ ఈ బస్సు యాత్ర నిర్వహించాలని తలపెట్టాం. ఒక వైపు సిద్ధం సభల ప్రతిధ్వని వినిపించింది. జాతీయ స్థాయిలో కూడా అందరి దృష్టి ఇటువైపు పడింది. దానికి కొనసాగింపుగా క్షేత్ర స్థాయిలోకి వెళ్లి మేము సిద్ధం, మా బూత్ సిద్ధం అని బూత్ స్థాయిలో కూడా చైతన్యవంతులయ్యారు .వచ్చే ఎన్నికలకు సమాయత్తంగా ఉన్నామని వారు ప్రకటిస్తున్నారు. ఇడుపులపాయ నుంచి ఉత్తరాంధ్ర వరకూ ఈ నెల 27 నుంచి ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి గారు ఇడుపులపాయ నుంచి బస్సు యాత్ర ప్రారంభిస్తారు. కార్యకర్తలందరినీ మేమంతా సిద్ధం అని సమాయత్తం చేసేందుకు, వారిలో చైతన్యం నింపేందుకు ఈ బస్సు యాత్ర అని సజ్జల వివరించారు. రాష్ట్రమంతటా ఉన్న కోట్లాది మంది అభిమానులు, పార్టీ కార్యకర్తలు ఎన్నికల యుద్ధానికి సన్నద్ధం అని డిక్లేర్ చేసే సందర్భం ఇది. 27వ తేదీ మొదలైతే.. నోటిఫికేషన్ వచ్చే దాదాపు 18వ తేదీ వరకూ ఈ బస్సు యాత్ర కొనసాగే అవకాశం ఉంది. సిద్ధం సభలు జరిగిన నాలుగు నియోజకవర్గాలు పోను మిగిలిన నియోజకవర్గాలన్నీ కలిసి వచ్చేలా బస్సు యాత్ర ప్లాన్ జరుగుతుంది. ఆ తర్వాత నోటిఫికేషన్, నామినేషన్లు మొదలైనప్పటి నుంచీ ఎన్నికల సభలకు ముఖ్యమంత్రి బయలుదేరతారు. మా పార్టీ పెట్టినప్పటి నుంచీ అట్టడుగు వర్గాల వైపు నిలబడి అధికారం వచ్చిన తర్వాత ఈ ఐదేళ్లు వారి కోసం జగన్ తపన పడ్డారు. ఇదే రీతిలో 27వ తేదీ నుంచి పూర్తిగా ఆయన యాత్రలోనే ఉంటారు. పండుగలు, సెలవులు వచ్చినా ఆయన అక్కడే ఉంటారు. 27వ తేదీ ఉదయం ఇడుపులపాయలో మహానేత వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులు అర్పిస్తారు. ఆ రోజు సాయంత్రం ప్రొద్దుటూరు చేరుకుని అక్కడ తొలి 'మేమంతా సిద్ధం'సభ జరుగుతుంది. చాలా పెద్ద ఎత్తున ఈ సభలు జరుగుతాయి.. అంచనాలకు మించి జరుగుతాయి. గతంలో ఎన్నడూ లేనంతగా రోజుకో ఒక మహాసభ జరుగుతుంది. ప్రతి పార్లమెంటు, ప్రతి జిల్లా మేం సిద్ధం అని డిక్లేర్ చేసేలా ఈ సభలు జరుగుతాయి. బస్సు యాత్రలో ప్రతి రోజు ఉదయం వివిధ వర్గాలతో ఇంటరాక్షన్ కార్యక్రమం ఉంటుంది. ఈ ఐదేళ్ల పరిపాలన చూసిన తర్వాత ఇంకా ఏమైనా సలహాలు, సూచనలు కూడా తీసుకుంటారు. మధ్యాహ్నం తర్వాత పార్టీ వారిని కలుస్తారు. సభ జరిగే నియోజకవర్గానికి వెళ్లి అక్కడి సభలో పాల్గొంటారు. వీలైనంత వరకూ ఒక పార్లమెంటులో రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సభలు పెడితే బాగుంటుందని భావిస్తున్నాం. ఎంత మంది కూటమి కట్టినా మా బ్రాండ్ జగన్ అని సజ్జల స్పష్టం చేశారు. అన్ని రకాల శక్తులు, ప్రత్యర్థులు ఏకంగా వస్తున్న పరిస్థితి చూస్తున్నాం. మా వైపు ఒంటరిగా వస్తున్నారు.

# రాయబరేలిపై బిజెపి వ్యూహాత్మక అడుగులు

### నూపుర్ శర్మన్ బరిలో దింపుతారని ప్రచారం
### రాయబరేలీ కాంగ్రెస్ అభ్యర్థిపై అనిశ్చిత
### అమేథీలో మరోమారు పోటీ చేస్తున్న స్మృతి ఇరానీ

**న్యూఢిల్లీ,మార్చి19:** యూపిలోని రాయబరేలిపై ఇజెపి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. గతంలో సోనియా ప్రాతినిధ్యం వహించిన ఈ స్థానంలో బీజేపీ అభ్యర్థిగా నుపుర్ శర్మకు ఈ స్థానంలో బీజేపీ టిక్కెట్టు ఇచ్చే అవకాశం ఉందని చర్చ సాగుతోంది. ఆప్ అధినేత, దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌పై నుపుర్ శర్మ గత ఎన్నికల్లో పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో నుపుర్ 31 వేలకు పైగా ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. ఓ టీవీ ఛానెల్‌లో జరిగిన డిబేట్ లో మహమ్మద్ ప్రవక్తపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇది పెను దుమారం రేపింది. తీవ్ర నిరసనలు వెల్లువెత్తడంతో ఆమెను బీజేపీ పార్టీ నుంచి బహిష్కరించింది. ఈ విషయం అంతర్జాతీయ స్థాయిలోనూ చర్చనీయాంశమైంది. ఈ పరిస్థితుల నడుమ రాయ్‌బరేలీ నుంచి నుపుర్‌కు బీజేపీ టిక్కెట్ ఇస్తుందనే ఊహాగానాలు హాట్ టాపిక్ గా మారాయి. గాంధీ కుటుంబానికి కంచు కోటగా భావిస్తున్న రాయ్ బరేలీలో కాంగ్రెస్ తరపున బలమైన అభ్యర్థులు లేకపోవడంతో బీజేపీ అభ్యర్థి నుపుర్ శర్మ సునాయాసంగా విజయం సాధిస్తారనే అంచనాలు మొదలయ్యాయి. రాయ్‌బరేలీ నుంచి ప్రియాంక గాంధీ పోటీ చేస్తారని గతంలో వార్తలు వచ్చాయి. అయితే దీనిపై ఎలాంటి అధికార ప్రకటన విడుదల కాలేదు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో 400 కంటే ఎక్కువ సీట్లు గెలవాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ క్రమంలో అభ్యర్థుల ఎంపికలో ఆచితూచి వ్యవహరిస్తున్నారు. గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతున్నారు. ఇందుకోసం బీజేపీ, మిత్రపక్షాలు ఒక్కో సీటుపై ప్రత్యేక వ్యూహాలు రచిస్తున్నాయి. జనాభా పరంగా దేశంలోనే నెంబర్ 1 రాష్ట్రంగా నిలిచిన ఉత్తరప్రదేశ్‌లో 80 లోక్ సభ స్థానాలు ఉన్నాయి. 2019లో ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ ఒక్క సీటు మాత్రమే గెలుచుకుంది. ఈ ఎన్నికల్లో రాయ్‌బరేలీ నుంచి సోనియా గాంధీ విజయం సాధించారు. 2004 నుంచి వరసగా ఎన్నికల్లో గెలుస్తున్నారు. కానీ ఈ ఏడాది లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేయకూడదని నిర్ణయించుకున్నారు. అయితే ఈ ఎన్నికలకు ముందే ఆమె రాజ్యసభకు వెళ్లారు. దీంతో బరేలీ భవితవ్యంపై దేశవ్యాప్తంగా చర్చలు మొదలయ్యాయి. ఇన్నాళ్లూ ఉత్తరప్రదేశ్‌లో రాయ్‌బరేలీ, అమేథీ లోక్‌సభ స్థానాలు గాంధీ-నెహ్రూ కుటుంబానికి కంచుకోటలుగా ఉండేవి. కానీ 2019 లోక్‌సభ ఎన్నికల సమయం నుంచి పరిస్థితి మారింది. కంచుకోటకు బీటలువారాయి. ఆ ఎన్నికల్లో అమేథీలో రాహుల్ గాంధీ ఓటమి పాలవగా, సోనియా గాంధీ అతికష్టం మీద రాయ్‌బరేలీ నుంచి గ్టటెక్కారు. అయితే అదృష్టావశాత్తూ రాహుల్ గాంధీ కేరళలోని వాయనాడ్ నుంచి కూడా పోటీ చేయడంతో అక్కడ గెలిచి పార్లమెంటులో అడుగుపెట్టగలిగారు. ఇప్పుడు ఆయన కేరళను తన రాజకీయ స్థావరంగా మార్చుకున్నారు. రాయ్‌బరేలీ స్థానం నుంచి లోక్‌సభ ఎంపీగా పనిచేసిన సోనియా గాంధీ ఈసారి ప్రత్యక్ష ఎన్నికలకు దూరమై రాజ్యసభ సభ్యురాలుగా మారారు. అటువంటి పరిస్థితిలో ప్రియాంక గాంధీ లోక్‌సభ ఎన్నికల్లో రాయ్‌బరేలీ నుంచి పోటీ చేస్తారని, అలాగే రాహుల్ గాంధీ తన పాత సీటు అమేథీ నుండి కూడా బరిలోకి దిగుతారని ఊహాగానాలు వచ్చాయి. అయితే ఇప్పుడు ఇద్దరూ యూపీ నుంచి పోటీ చేయడానికి నిరాకరించినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. తమ సాంప్రదాయ స్థానాల నుండి గాంధీ కుటుంబంలోని సభ్యులెవరూ రాబోయే ఎన్నికల్లో పోటీ చేయడం లేదని స్పష్టమైంది. రాహుల్ గాంధీ కేరళలోని వాయనాడ్ నుంచి మాత్రమే పోటీ చేస్తున్నారు. పార్టీ ప్రకటించిన తొలి జాబితాలోనే ఆయన పేరు వాయనాడ్ నుంచి పేర్కొన్నారు. గాంధీ కుటుంబానికి దూరమైన తర్వాత ఇప్పుడు అందరి దృష్టి అమేథీ, రాయ్ బరేలీ స్థానాలపై పడింది. అక్కణ్ణుంచి ఎవరు పోటీ చేస్తారు? కాంగ్రెస్ ఎవరిని నిలబెడుతుంది? అన్నది ఆసక్తికర చర్చకు దారితీస్తోంది. నెహ్రూ-గాంధీ కుటుంబానికి అమేథీ, రాయ్‌బరేలీ లోక్‌సభ స్థానాలతో భావోద్వేగ సంబంధం ఉంది. రాయ్‌బరేలీతో నెహ్రూ-గాంధీ కుటుంబానికి నాలుగు తరాల బంధం ఉండగా.. అమేథీ సీటుతో గాంధీ కుటుంబానికి ఉన్న అనుబంధం 1977లో సంజయ్ గాంధీ ఎన్నికలలో పోటీ చేసిన నాటిది. ఫిరోజ్ గాంధీ రాయ్ బరేలీ నుండి ఎన్నికలలో పోటీ చేయడం ద్వారా ఎంపీ అయ్యారు. ఆ తర్వాత ఇందిరా గాంధీ దానిని తన కార్యక్షేత్రంగా చేసుకున్నారు. మొదట సంజయ్ గాంధీ, ఆ తర్వాత రాజీవ్ గాంధీ అమేథీ నుంచి ఎన్నికల్లో పోటీ చేశారు. తాజాగా సోనియా గాంధీ, రాహుల్ అమేథీని తమ కార్యక్షేత్రంగా చేసుకున్నారు. అయితే అమేథీలో బీజేపీ అభ్యర్థి స్మృతి ఇరానీ చేతిలో రాహుల్ గాంధీ ఓడిపోయి ఐదేళ్లవుతోంది. కానీ ఆ ఓటమి మిగిల్చిన గాయం నుంచి అటు కాంగ్రెస్, ఇటు గాంధీ కుటుంబం ఇంకా కోలుకోలేదు. దీంతో అమేథీతో గాంధీ కుటుంబానికి ఉన్న అనుబంధం, భావోద్వేగ సంబంధం మునుపటిలా లేదు. అందుకే రాహుల్ గాంధీ ఇప్పుడు వయనాడ్ స్థానం నుంచి మాత్రమే పోటీ చేయాలని నిర్ణయించుకున్నారు. స్వాతంత్ర్యం తరువాత, ఫిరోజ్ గాంధీ రాయ్‌బరేలీ నుండి మొదటి ఎంపీ. దీని తర్వాత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ రాయ్‌బరేలీని తన కార్యక్షేత్రంగా చేసుకుని 1967 లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించారు. ఆ తర్వాత 1971 ఎన్నికల్లో కూడా ఇందిరా గాంధీ ఇక్కడ నుండి గెలిచారు. కానీ 1977లో ఆమె జనతా పార్టీకి చెందిన రాజనారాయణ చేతిలో ఓడిపోయారు. 1980 లోక్‌సభ ఎన్నికల్లో ఇందిరా గాంధీ రాయ్‌బరేలీతో పాటు నాటి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లోని మెదక్ నుంచి కూడా పోటీ చేసి రెండు స్థానాల్లో విజయం సాధించారు. అయితే ఆమె రాయ్‌బరేలీ స్థానానికి రాజీనామా చేసి మెదక్ స్థానం నుంచి ఎంపీగా కొనసాగారు. ఆ తర్వాత ఇందిరా గాంధీ ఎన్నడూ రాయ్ బరేలీ స్థానం నుంచి ఎన్నికల్లో పోటీ చేయలేదు. అంతేకాదు, గాంధీ కుటుంబంలోని ఏ సభ్యుడు కూడా రాయ్‌బరేలీ స్థానం నుండి సుమారు 43 సంవత్సరాలుగా ఎన్నికల్లో పోటీ చేయలేదు. ఆ కుటుంబానికి కానీ దూరపు బంధువులకు మాత్రమే టిక్కెట్ ఇచ్చింది. ఇప్పుడు రాహుల్ గాంధీ అమేథీలో ఓటమి తర్వాత ఇందిర నడిచిన బాటలోనే నడవాలని భావిస్తున్నారు. ఇందిరాగాంధీ రాయ్‌బరేలీ స్థానాన్ని వదిలిపెట్టిన తర్వాత, అరుణ్ నెహ్రూ కాంగ్రెస్ నుంచి ఎన్నికల్లో పోటీ చేసి గెలిచి ఎంపీ అయ్యారు. అరుణ్ నెహ్రూ మోతీ లాల్ నెహ్రూ బంధువు భాయ్ శ్యామ్ లాల్ నెహ్రూ మనవడు. ఇదీ గాంధీ కుటుంబానికి ఉన్న అనుబంధం. రాజీవ్ గాంధీ రాజకీయాల్లోకి వచ్చినప్పుడు అరుణ్ నెహ్రూ ఆయనకు సలహాదారుగా ఉన్నారు. కానీ తరువాత కాంగ్రెస్‌ను వీడి వీపీ సింగ్‌తో పాటు చేరారు. అరుణ్ నెహ్రూ 1981, 1984లో రాయ్‌బరేలీ నుంచి ఎంపీ అయ్యారు. ఆయన జనతాదళ్‌లో చేరినప్పుడు కాంగ్రెస్ షీలా కౌల్‌కు టికెట్ ఇచ్చింది. షీలా కౌల్ ఇందిరా గాంధీ మామ భార్య. షీలా కౌల్ 1989, 1991లో రాయ్‌బరేలీ స్థానం నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. షీలా కౌల్ తర్వాత, కాంగ్రెస్ 1996లో రాయ్‌బరేలీ నుంచి ఆమె కుమారుడు విక్రమ్ కౌల్‌ను అభ్యర్థిగా చేసింది, కానీ అతను గెలవలేకపోయాడు. దీని తర్వాత 1998లో కాంగ్రెస్ షీలా కౌల్ కుమార్తె దీపా కౌల్‌ను రాయ్‌బరేలీ నుండి అభ్యర్థిగా చేసింది, కానీ ఆమె కూడా గెలవలేకపోయింది. 1999లో కాంగ్రెస్ టిక్కెట్‌పై రాయ్‌బరేలీ నుంచి ఎంపీగా గెలిచిన కెప్టెన్ సతీష్ శర్మకు కాంగ్రెస్ టిక్కెట్ ఇచ్చింది. కెప్టెన్ శర్మ గాంధీ కుటుంబానికి చెందినవాడు కాదు. కాకపోతే రాజీవ్ గాంధీకి స్నేహితుడు. తనను రాజకీయాల్లోకి రాజీవ్ గాంధీయే తీసుకొచ్చారు. 1991లో రాజీవ్ గాంధీ హత్య తర్వాత అమేథీ లోక్‌సభ స్థానం నుంచి కెప్టెన్ సతీష్ శర్మకు కాంగ్రెస్ టికెట్ లభించింది. ఆ సమయంలో సోనియా గాంధీ రాజకీయాల్లోకి రావడానికి నిరాకరించారు. అప్పుడు కాంగ్రెస్ పార్టీ కెప్టెన్ శర్మను అమేథీ నుండి అభ్యర్థిగా చేసింది. కెప్టెన్ శర్మ 1991, 1996లో అమేథీ నుంచి గెలిచి ఎంపీగా ఉండి కేంద్రంలో మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత 1998లో కూడా కెప్టెన్ శర్మ అమేథీ నుంచి ఎన్నికల్లో పోటీ చేసినా గెలవలేకపోయారు. రాజీవ్ గాంధీ హత్య తర్వాత ఎనిమిదేళ్ల పాటు గాంధీ కుటుంబంలో ఎవరూ లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయలేదు. ఇందిరా గాంధీ రాయ్‌బరేలీ స్థానాన్ని వదిలిపెట్టినప్పుడు, ఆమె తన స్థానంలో రాయ్‌బరేలీ నుంచి బయటి వ్యక్తులను నిలబెట్టకుండా తన బంధువులపై మాత్రమే నమ్మకం పెట్టుకున్నారు. 1999లో సోనియా గాంధీ రాజకీయాల్లోకి వచ్చి ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు అమేథీ ప్రాంతాన్ని తన కార్యక్షేత్రంగా మార్చుకున్నారు.

తెలంగాణ వీణ

# సినిమా

బుధవారం, మార్చి 20 2024



## మహేశ్‌తో త్వరలోనే

# షూటింగ్ ప్రారంభం

### జపాన్ వెళ్లిన సందర్భంలో జక్కన్న వెల్లడి



రాజమౌళి-మహేశ్‌బాబు కాంబినేషన్‌లో రానున్న సినిమాకు సంబంధించి కీలక అప్‌డేట్ వచ్చింది. ఇటీవల జపాన్ వెళ్లిన దర్శకుడు రాజమౌళి స్థానిక మీడియాతో మాట్లాడుతూ మహేశ్ బాబుతో సినిమా చేస్తున్నా. ఆయన మంచి నటుడు. చాలా అందంగా ఉంటారు. మీలో కొందరికి ఆయన గురించి తెలిసే ఉంటుంది. ఈ చిత్రానికి సంబంధించి ప్రీప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. త్వరలో చిత్రీకరణను ప్రారంభిస్తాం. వేగంగా నిర్మాణం పూర్తి చేసి మహేశ్‌బాబును ఇక్కడికి తీసుకురావాలని భావిస్తున్నా అని వెల్లడించారు.

రామ్‌చరణ్, జూనియర్ ఎన్టీఆర్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం ’ఆర్‌ఆర్‌ఆర్’ను దర్శకుడు రాజమౌళి  తెరకెక్కించారు. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం రికార్డులు సృష్టించింది. దీనిలోని ’నాటు నాటు’ పాట బెస్ట్ ఒరిజనల్ సాంగ్ కేటగిరీలో ఆస్కార్‌ను సొంతం చేసుకుంది. ఈ సినిమా జపాన్‌లో గతేడాది విడుదలైంది. ఇటీవల అక్కడి ప్రేక్షకులతో కలిసి ఈ చిత్రాన్ని వీక్షించేందుకు రాజమౌళి జపాన్ వెళ్లారు. వారి అభిమానాన్ని ప్రశంసిస్తూ ఎక్స్‌లో ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. జపాన్‌వాసులు ’ఆర్‌ఆర్‌ఆర్’ చిత్రాన్ని ఎంతగానో ఆదరిస్తున్నారు. అక్కడి ప్రజలు తమకు ఇష్టమైనవారికి ’ఆర్గామి క్రేన్స్’ను బహూకరించడం సంప్రదాయం. ఈ చిత్రాన్ని వీక్షించిన 83 ఏళ్ల వృద్ధురాలు నాకు దానిని ఆప్యాయంగా ఇచ్చారు. అందుకోసం థియేటర్ బయట ఆమె కొన్ని గంటలు ఎదురుచూశారు. వారి అభిమానానికి కృతజ్ఞతలు అని రాజమౌళి పేర్కొన్నారు. దీనికి సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్ అవుతోన్నాయి.



# సూర్య మూవీ విడుదల వాయిదా



తమిళ అగ్ర కథానాయకుడు సూర్య, సుధా కొంగరాల కాంబినేషన్‌లో రానున్న సినిమా వాయిదా పడింది. ఈ విషయాన్ని చిత్రబృందం ఎక్స్ వేదికగా ప్రకటించింది. పురాణనూరు చిత్రీకరణ అధిక సమయం తీసుకుంటుంది. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. ఈ చిత్రం మాకెంతో ప్రత్యేకం. ప్రేక్షకులకు నచ్చేలా తెరకెక్కించేందుకు ప్రయత్నిస్తున్నాం. త్వరలో షూటింగ్ ప్రారంభిస్తాం అని పేర్కొంది. ’ఈ సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం. మీ కాంబినేషన్‌లో వచ్చిన ’సూరారై పోట్రు’ (ఆకాశం నీ హద్దురా) మంచి విజయాన్ని అందుకుంది. ఈ చిత్రం కూడా హిట్ అవుతుందనే నమ్మకం ఉంది’ అని అభిమానులు కామెంట్స్ పెడుతున్నారు. సూర్య43 వర్కింగ్ టైటిల్‌తో ఈ సినిమా తెరకెక్కనుంది.


ఇందులో మలయాళ హీరో దుల్కర్ సల్మాన్, నజ్రియా, బాలీవుడ్ నటుడు విజయ్ వర్మ కీలక పాత్రల్లో నటించనున్నారు. జీవీ ప్రకాశ్ మ్యూజిక్ డైరెక్టర్. 2డీ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తోంది. గతంలో దీనికి సంబంధించిన పోస్టర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. అందులో టైటిల్ ’పురాణనూరు’ పేరుతో ముగుస్తుంది. ప్రస్తుతం సూర్య, శివ దర్శకత్వంలో ’కంగువా’లో నటిస్తున్నారు. దిశా పఠానీ కథానాయిక. బాబీ దేవోల్ ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నారు. జగపతి బాబు, యోగిబాబు తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. వేసవిలో ఈ సినిమా విడుదల కానుంది.



# శివానీ నాగరం మంచి సింగర్

అంబాజీపేట మ్యారేజి బ్యాండు’ చిత్రంతో హీరోయిన్‌గా పరిచయం అయిన తెలుగమ్మాయి శివాని నాగరం. సుహాస్ హీరోగా దుశ్యంత్ కటికినేని దర్శకత్వంలో ధీరజ్ మొగిలినేని నిర్మించిన ఈ చిత్రం ఫిబ్రవరి 2న రిలీజై మంచి విజయం దక్కించుకుంది. ఈ సినిమాలో హీరోయిన్ గా నటించిన శివాని తనదైన నటనతో..క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ తో ఆడియన్స్ మనసులని దోచేసింది. అయితే ఈ అమ్మడికి నటనలోనే కాదు..సింగర్ గా కూడా తన సినిమా ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది. లేటెస్ట్‌గా శివాని నాగరం సింగర్ గా అవతారమెత్తింది. ఆరంభం అనే సినిమాలో శివాని ఓ బ్యూటిఫుల్ లవ్ సాంగ్ పాడింది. ’అమాయకంగా హడావుడేమి లేక..తార చేరుకుందా ఇలా. అయోమయంగా తలాడించులాగ, నేల మారుతుందే ఎలా..కాలానికే కొత్త రంగు పూసే, మాయతార సొంతమేగా, హాయి సంతకాలు చేసేనా..’ అంటూ మంచి లవ్ ఫీల్ తో ఓ మంచి కంపోజిషన్ తో సాగుతుందీ ఈ పాట. నిజానికి ఈ పాటకు మాత్రం శివాని నాగరం వాయిస్ స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచిందిని చెప్పొచ్చు. రీసెంట్?గా రిలీజ్ చేసిన ఈ పాట చాలా వినసొంపుగా ఉండటంతో పాటు లిరికల్ వీడియోలో శివాని నాగారం ఇచ్చిన పెర్ఫార్మన్స్ క్యూట్ గా తనవైపు తిప్పుకునేలా ఉంది. ఇక టాలీవుడ్ లో  హీరోయిన్స్ గా రాణిస్తూనే..సింగర్స్ గా మారిన వాళ్ళు చాలానే ఉన్నారు. అందులో నిత్యామీనన్, శ్రుతి హాసన్, ఎన్టీఆర్, తమిళ హీరో శింబు, సిద్దార్థ్ సహా ఎంతోమంది అదిరిపోయే పాటలు పాడారు.మరి న్యూ టాలెంటెడ్ శివాని హీరోయిన్ గా..సింగర్ గా ముందు ముందు ఎలా ఆకట్టుకుంటుందో చూడాలి.  ఆరంభం సినిమా విషయానికి వస్తే..మోహన్ భగత్, సుప్రిత సత్యనారాయణ్, భూషణ్ కల్యాణ్, రవీంద్ర విజయ్ కీ రోల్స్ ప్లే చేస్తున్న మూవీ ఆరంభం. ఈ సినిమాను ఏవీటీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై అభిషేక్ వీటీ నిర్మిస్తున్నారు.





# మంచు లక్ష్మి ఫాంటసీ మూవీ ఆదిపర్వం

మంచు లక్ష్మి ప్రధాన పాత్రలో నటించిన సోషియో ఫాంటసీ మల్టీ లింగ్యుల్ ఫిలిం ఆదిపర్వం  చిత్రానికి సంజీవ్ మేగోటి దర్శకుడు. రావుల వెంకటేశ్వర్ రావు సమర్పణలో అన్వికా ఆర్ట్స్, ఎ.ఐ ఎంట్టంల్గ÷న్మెంట్స్ సంయుక్త నిర్మాణంలో ఐదు భాషల్లో ఈ సినిమా రూపుదిద్దుకుంది. ఈ చిత్రం 1974 నుంచి 1992 మధ్య జరిగే పీరియాడిక్ డ్రామాగా తెరకెక్కింది. సోమవారం ఐదు భాషల్లో ట్రైలర్ విడుదల చేశారు.  తెలంగాణ ఎఫ్.డి.సి ఛైర్మన్ ఎన్. గిరిధర్ చేతుల మీదుగా ఆదిపర్వం తెలుగు ట్రైలర్ విడుదలైంది. జడ్చర్ల ఎమ్మెల్యే జె అనిరుధ్ రెడ్డి తమిళ ట్రైలర్, ప్రముఖ దర్శకులు నీలకంఠ కన్నడ ట్రైలర్, ప్రముఖ రియల్టర్ శిల్పా ప్రతాప్ రెడ్డి మలయాళ ట్రైలర్, చిత్ర సమర్పకులు రావుల వెంకటేశ్వర్ రావు హిందీ ట్రైలర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్న కుమార్, బిల్డర్ కైపా ప్రతాప్ రెడ్డి, నటీనటులు ఢిల్లీ రాజేశ్వరి, సత్య ప్రకాష్, శివ కంఠమనేని, వెంకట్ కిరణ్, జెమినీ సురేష్, ఆదిత్య ఓం, శ్రీజిత ఘోష్, సీనియర్ జర్నలిస్టులు ప్రభు, ఆర్.డి.ఎస్ ప్రకాష్, సినిమాటోగ్రాఫర్ ఎస్.ఎస్. హరీష్, ఎగ్జిక్యూటివ్ నిర్మాత ఘంటా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అతిధులంతా సినిమా ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు. లక్ష్మి మంచు మాట్లాడుతూ.. ’నాకు సంజీవ్ గారు కథ చెప్పినప్పుడు ఇంత పెద్ద సినిమా తక్కువ సమయంలో ఎలా చేస్తారని అనుకున్నా. పోస్టర్ చూస్తుంటే నేను ఇన్ని క్యారెక్టర్లు చేశానా అనిపిస్తుంది.

నవ రసాలు, అన్ని రకాల ఎమోషన్స్ ఈ సినిమాలో ఉన్నాయి. అందరికీ ఈ సినిమా నచ్చుతుంది. మా దర్శకుడు చాలా స్వీట్ పర్సన్. మా నిర్మాతలు కోరుకున్న దాని కంటే ఎక్కువ విజయం సాధించాలని కోరుతున్నా’ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓ అభిమాని మంచు

లక్ష్మికి పాదాభివందనం చేయగా పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన అభిమానులు మంచు లక్ష్మిని గజమాలతో సత్కరించారు. దర్శకుడు సంజీవ్ మేగోటి మాట్లాడుతూ.. ’మంచు లక్ష్మి గారి ద్వారా మీరు స్టార్ డైరెక్టర్ కాబోతున్నారని ’ఆదిపర్వం’ పోస్టర్ చూసి చాలామంది చెప్పారని అది నాకు చాలా సంతోషంగా అనిపించిందని, అవార్డు వచ్చినంత ఆనందం వేసిందన్నారు. ఈ మూవీలో మంచు లక్ష్మి గారి విశ్వరూపం చూస్తామని.. ఆదిత్య ఓం గారిని కొత్త పాత్రలో చూస్తారన్నారు. ఎస్తర్ కీలక పాత్ర చేశారన్నారు. శ్రీజిత ఘోష్ వద్దని 99 మంది చెబితే నేను ఒక్కడినే ఆ అమ్మాయి అయితే బాగుంటుందని చెప్పా అని ఆమె 1000 శాతం న్యాయం చేసిందన్నారు. క్షేత్ర పాలకుడిగా శివ కంఠమనేని, లక్ష్మి మంచుభర్త పాత్రలో జెమిని సురేష్, థియేటర్ ఆర్టిస్ట్ వెంకట్ కిరణ్ చక్కని నటన కనబరిచారన్నారు.

మొత్తంగా ఈ సినిమాలో సుమారు 400 మంది నటించారన్నారు. ఈ సినిమాకు బలం, బలగం మంచు లక్ష్మి (ఓజీనిఇ్పరబీ ఒజీబరపతి) గారని, దాదాపు 7 గెటప్స్ వేసిందన్నారు. దాదాపు 50 అడుగుల ఎత్తులో ÷ట్స్ చేశారని, ఆవిడ లేకపోతే ఈ మూవీ లేదని. ఈ మూవీకి ఇంత ప్రాముఖ్యం వచ్చేది కాదని ఇది ఆరంభం మాత్రమే’ అని అన్నారు.

**Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Fiat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Edil Kapra, Med Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35658720, RNI Reg NO: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written**